RNI No : APTEL 2020/80757

www.sreeprasthanam.in

# శ్రీ ప్రస్థానం

మన దేశం..మన హక్కు

తెలుగు దినపత్రిక

## అవినీతిపరులకు ఓటుతో బుద్ధి చెప్పండి..

### వేమిరెడ్డి దంపతులు

కోవూరు,ఎన్నికల ప్రచారం చివరి దశకు చేరుకున్న వేళ వేమిరెడ్డి దంపతులు ప్రసన్న కుమార్ రెడ్డి పై పదునైన విమర్శలు చేశారు. నెల్లూరు జిల్లా ఇందుకూరుపేటలో దువ్వూరి కళ్యాణ్ రెడ్డి ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు.. ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కొవ్వూరు ఎమ్మెల్యే అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి లకు ప్రజలు ఇందుకూరుపేటలో బ్రహ్మరథం పెట్టారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అవినీతిపరులకు ఓటుతో గుణపాఠం చెప్పాలన్నారు. ల్యాండ్ మాఫియా సాండ్ మాఫియా గ్రావెల్ మాఫియా లతో ప్రసన్న కుమార్ రెడ్డి కోట్లు గడిచాడు అన్నారు. తమ విలువైన ఓటును సైకిల్ గుర్తుపై వేసి గెలిపించాలని గ్రామ ప్రజలు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఇందుకూరుపేట ప్రజలు పాల్గొన్నారు.

## విలేఖరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల వ్యాప్తంగా " శ్రీ ప్రస్థానం దినపత్రికలో " పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, సిసి ఇంచార్జులు, మండల స్థాయి పాత్రికేయులు కావలెను. సమాజంలో జరిగే ప్రతి విషయాన్ని ప్రజల ముంగిటకు తీసుకెళ్లాలనే ఆసక్తి, అనుభవం ఉన్నవారికి ప్రధాన్యత ఉంటుంది.

పెరుమాళ్ళ వర ప్రసాద్

సంప్రదించవలసిన నంబర్లు

94916 28386 85220 22029

Land Line No : 08517 224194

కర్నూలు సంపుటి : 04 సంచిక : 24 ఆదివారం 12-05-2024 పేజీలు :04 వెల:రూ.2.00

## పాకిస్థాన్ కు అణు బాంబు నిర్వహణ కూడా కష్టమే: మోడీ

భువనేశ్వర్: జూన్ 4 తర్వాత కాంగ్రెస్ కు ప్రతిపక్షానికి కావలసినంత సంఖ్యా బలం కూడా ఉండకుండా 50 స్థానాల కంటే తక్కువ బలమే ఉండగలదని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. ఒడిశాలోని కంధమల్ లోక్ సభ నియోజకవర్గంలో నిర్వహించన ర్యాలీలో ఆయన నేడు ప్రసంగించారు. ఎన్డిఏ 400కు పైగా సీట్లను గెలువబోతోందని, బిజెపి ఇదివరకటి తన రికార్డులను కూడా అధిగమించగలదని అన్నారు. ''నా మాటను రికారు&ధగా ఉంచుకోండి'' అని మోడీ అన్నారు."షెహజాదా రాహుల్ గాంధీ ప్రతి రోజు ఏదో ఓ ప్రకటన చేస్తూనే ఉన్నారు. ప్రతిపక్షానికి కావలసినంత సంఖ్యా బలం కూడా కాంగ్రెస్ కు ఇవ్వకూడదని దేశం నిర్ణయించుకున్నది. కాంగ్రెస్ కు 50 కంటే తక్కువ సీట్లే వస్తాయి. అది మీరు జూన్ 4న చూస్తారు" అని మోడీ తెలిపారు.కాన్పూర్ ర్యాలీలో రాహుల్ గాంధీ "జూన్ 4 తర్వాత మోడీ ప్రధానిగా ఉండబోరు" అన్న మరునాడే మోడీ పై విధంగా అన్నారు. అటల్ బీహారీ వాజ్ పేయి ప్రధానిగా ఉన్నప్పుడు భారత్ పొక్రాన్ లో న్యూక్లియర్ టెస్ట్ చేసింది. ప్రపంచంలోని భారతీయులంతా దీనికి గర్వించారు. పాకిస్థాన్ అణు శక్తికి కాంగ్రెస్ భయపడుతోంది. వారి మైండ్ సెట్ అలాంటిది. "నేడు పాకిస్థాన్ తన అణు బాంబును నిర్వహించడం కూడా కష్టమైపోయింది. దానిని వారిప్పుడు ఎవరికైనా అమ్మేయాలని అనుకుంటన్నారు. అయితే అది అంత నాణ్యమైనదేమి కాదని ప్రజలకు తెలుసు. అందుకే అది అమ్ముడవ్వడం లేదు" అని ప్రధాని చెప్పుకొచ్చారు.కాంగ్రెస్ విధానాల వల్లే జమ్మూకశ్మీర్ 60 ఏళ్లుగా ఉగ్రవాదాన్ని ఎదుర్కొంటూ వస్తోందన్నారు. ఒడిశా ప్రభుత్వం పై కూడా ప్రధాని విమర్శలు గుప్పించారు. పూరీ జగన్నాథ్ మందిరం తాలూకు 'రత్న భండార్' తాళంచెవులు కనిపించకుండా పోయాయని అన్నారు. రత్న భండార్ లో ఉన్న ఆభరణాల రికార్డులను మెయిన్ టైన్ చేయాలని జగన్నాథ్ మందిర చట్టం చెబుతోందని మోడీ వివరించారు. రత్న భండార్ తాలూకు ఆభరణాల అధికారిక రికార్డులు లేవు. ఆ భండాగారం తాళంచెవులు పోయి ఆరు సంవత్సరాలు అవుతున్నాయి" అని మోడీ వివరించారు.



## ప్రభుత్వ పథకాలను అడ్డుకున్న కూటమికి ఏపీ ప్రజలు బుద్ధి చెప్పాలి : ఏపీ సీఎం జగన్



అమరావతి : ఏపీలో కూటమి నాయకులు కుట్రలు చేస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరకుండా అడ్డుకుంటున్నారని,ఎన్నికల్లో వారికి తగిన బుద్ధి చెప్పాలని ఏపీ సీఎం వైస్ జగన్ కోరారు. పల్నాడు జిల్లా చిలకూరిపేటలో నిర్వహించిన రోడ్ షోలో జగన్ మాట్లాడారు.వృద్ధులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు అందించే పెన్షన్ ను ఇంటికి రాకుండా చంద్రబాబు అడ్డుకున్నారని ఆరోపించారు. ఇతర ప్రభుత్వ పథకాలను ఢిల్లీ పెద్దలతో కలిసి అడ్డుకున్నారని విమర్శించారు. రాష్ట్రంలో పేదవాడు ఒకవైపు.. పెత్తందార్లు మరోవైపు పోటీ చేస్తున్నారని పేర్కొన్నారు.ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్, రిజిస్ట్రేషన్ల మీద కూటమి దుష్ప్రచారం చేస్తుందని మండిపడ్డారు. వైసీపీ ఇచ్చిన మేనిఫెస్టోను ఒక బైబుల్‌గా, ఒక ఖురాన్‌గా, ఒక భగవద్గీతగా పాటిస్తూ ఏకంగా 99 శాతం హామీలు నెరవేర్చామని వెల్లడించారు. 59 నెలల పాలనలో గతంలో ఎప్పుడూ చూడని మార్పులు తీసుకొచ్చామని అన్నారు. సుమారు. రూ. 2.70 లక్షల కోట్లను బటన్ నొక్కడం ద్వారా నేరుగా లబ్ధిదారుల ఖాతల్లోకి జమ అవుతున్నాయని వివరించారు. ఎక్కడా లంచాలు లేవు, వివక్ష అంతకంటే లేదని జగన్ స్పష్టం చేశారు.

## పవన్‌కు మద్దతుగా జస్ట్ ట్వీట్.. వైసీపీ అభ్యర్థి కోసం ఇంటికి.. ఏపీ రాజకీయాల్లో చర్చగా మారిన అల్లు అర్జున్



సార్వత్రిక ఎన్నికల వేళ అల్లు అర్జున్ నంద్యాల పర్యటన ఏపీలో చర్చనీయాంశంగా మారింది. జనసేన పార్టీకి, పవన్ కల్యాణ్‌కు మద్దతుగా పలువురు సినీ ప్రముఖులు ఏపీలో విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. మెగా పవర్ స్టార్ రామ్‌చరణ్ కూడా పిఠాపురం వెళ్లి.. బాబాయ్‌కు మద్దతుగా రోడ్ షో నిర్వహించారు. కానీ అదే మెగా ఫ్యామిలీ నుంచి ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ మాత్రం జనసేనాని కూటమికి వ్యతిరేకంగా వైసీపీ తరఫున ప్రచారంలో పాల్గొన్నారు. తన స్నేహితుడు శిల్పా రవిచంద్రకిశోర్ రెడ్డికి మద్దతుగా బన్నీ నంద్యాలలో ప్రచారం చేశారు.ఎన్నికల ప్రచారంలో చివరి రోజైన శనివారం నాడు అల్లు అర్జున్ నంద్యాలలో పర్యటించారు. ఈ సందర్భంగా బన్నీ మాట్లాడుతూ.. తన మిత్రుడి కష్టం కళ్లారా చూశానని.. అందుకే ఇక్కడి వరకు వచ్చానని తెలిపారు. తనకు, రవికి ఎంత స్నేహం ఉన్నప్పటికీ ఏనాడూ ఆయన తనను ప్రచారానికి రమ్మని పిలవలేదని చెప్పారు. రవి కష్టాన్ని చూసి తానే నంద్యాలకు వచ్చానని తెలిపారు. గత ఎన్నికల సమయంలో రవికి మద్దతుగా ట్వీట్ చేశానని.. ఈసారి కూడా అలాగే చేయొచ్చని.. కానీ ట్వీట్ పెడితే మనసుకు సరిపోదని.. ఇంటికి వచ్చి సపోర్ట్ చేస్తున్నానని తెలిపారు. తన వాళ్లు ఏ రంగంలో ఉన్నా.. తన మనసుకు నచ్చితే ఎవరికైనా సపోర్ట్ చేస్తానని చెప్పుకొచ్చారు.అయితే.. వైసీపీ అభ్యర్థి శిల్పా రవిచంద్రకిశోర్ రెడ్డికి మద్దతుగా నంద్యాలలో బన్నీ ప్రచారం చేయడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. దీనికి ప్రధాన కారణం మెగా ఫ్యామిలీ కాబట్టి పవన్ కల్యాణ్‌కే అల్లు అర్జున్ సపోర్ట్ చేస్తారని అంతా అనుకున్నారు. అందరి ఊహలకు తగ్గట్టుగానే పవన్ కల్యాణ్‌కు మద్దతు ప్రకటించారు. 'మీ ఈ ప్రయాణంలో అనుకున్నది సాధించాలి.. సేవ చేయాలని, సేవకే అంకితం కావాలని ఎంచుకున్న ఈ మార్గం పట్ల నాకెప్పుడూ గర్వంగానే ఉంటుంది.

## ల్యాండ్ టైటిలింగ్ ప్రమాదకర చట్టం : చంద్రబాబు



అమరావతి : ఏపీలో అధికార వైసీపీ తీసుకొచ్చిన ల్యాండ్ టైటిలింగ్ చట్టం అత్యంత ప్రమాదకరమైనదని టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు అన్నారు. చిత్తూరు జిల్లా కేంద్రంలో నిర్వహించిన ప్రజాగళం బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ప్రజల భూములను లాక్కొనేందుకు చట్టాన్ని తీసుకొచ్చారని ఆరోపించారు.వివాదం ఉందని మీ భూములను రికార్డులు తారుమారు చేస్తారని , కోర్టులకు కూడా వెళ్లేందుకు అవకాశం లేకుండా చట్టాన్ని రూపొందించారని పేర్కొన్నారు. భూమి అంటే సెంటిమెంట్. దాని ముట్టుకుంటే ఖబర్దార్ అంటూ హెచ్చరించారు. కూటమి అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీపై తొలి సంతకం , ల్యాండ్ టైటిలింగ్ చట్టం రద్దుపై రెండో సంతకం చేస్తానని ప్రకటించారు. సంపద సృష్టించడం, పేదలకు పంచడమే కూటమి లక్ష్యమని వెల్లడించారు.రాబోయే ఐదేండ్లలో రాష్ట్రాభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేశామని పేర్కొన్నారు. కేంద్రంలో మోదీ (ఓనీటతి) , రాష్ట్రంలో కూటమి ఆధ్వర్యంలో రాష్ట్రాన్ని పరుగులు పెట్టిస్తామని తెలిపారు. బకాయిలతో కలిసి జులైలో రూ. 7వేలు పింఛన్ ఇస్తామని చంద్రబాబు ప్రకటించారు. అంతకు ముందు నంద్యాల సభలో బాబు మాట్లాడారు.

## ఏపీలోని ఆ ప్రాంతాల్లో ముందుగానే ముగిసిన ఎన్నికల ప్రచారం

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లోని పలు నియోజకవర్గాల్లో రెండు గంటల ముందుగానే ప్రచారం ముగిసింది . అరకు పాడేరు, రంపచోడవరం ప్రచారంలో సాయంత్రం నాలుగు గంటల వరకు ప్రచారాన్ని ముగించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పాలకొండ, కురుపాం, సాలూరులో సాయంత్రం 5 గంటలకు , మిగతా చోట సాయంత్రం 6 గంటల నుంచి ప్రచారం పరిసమాప్తి కానుంది.అల్లూరి సీతారామరాజు జిల్లాలోని అరకు, పాడేరు, రంపచోడవరం పూర్తిగా ఏజెన్సీ ప్రాంతాలు కావడంతో ఆ నియోజకవర్గంలో ఈనెల 13న పోలింగ్ రెండు గంటల ముందుగానే ప్రారంభించి, సాయంత్రం నాలుగు గంటలకు ముగించనున్నారు . అదేవిధంగా పాలకొండ, కురుపాం, సాలూరు నియోజకవర్గాల్లో మరికొద్ది నిమిషాల్లో ప్రచారం ముగియనుంది. మిగతా 169 నియోజకవర్గాల్లో సాయంత్రం 6 గంటలకు ప్రచారం సమాప్తం కానున్నది.



## అధికారంలోకి రాగానే ఎపికి ప్రత్యేకహోదా



పోలవరం,కడప స్టీల్ ఫ్యాక్టరీ పూర్తి చేస్తాం

ప్రత్యేకహోదా కోసం పనిచేయని జగన్, చంద్రబాబు

బిజెపికి ఎ, బి టీమ్‌లుగా పనిచేస్తున్న టిడిపి, వైసిపి

కడప నుంచి షర్మిలను పార్లమెంట్‌కు పంపాలి

వైఎస్ పాదయాత్ర స్ఫూర్తితోనే జోడోయాత్ర చేపట్టా

కడప ఎన్నికల ప్రచారంలో రాహుల గాంధీ వెల్లడి



కడప,మే11: కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఏపీకి తాము హామీ ఇచ్చిన విధంగా ప్రత్యేక హోదా ఇస్తామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. విభజన హామీల అమలుకు కాంగ్రెస్ కట్టుబడ ఇపనిచేస్తుందని అన్నారు. కడప బహిరంగ సభలో మాట్లాడిన రాహుల్.. బీజేపీ బీ టీం చంద్రబాబు, పవన్, జగన్ బీజేపీ బీ టీం అని విమర్శించారు. జగన్ ఏనాడు కేంద్రాన్ని ఏ విషయంలోనూ ప్రశ్నించ లేదన్నారు. ఈ పదేళ్లలో ఏపీకి ప్రత్యేక హోదా ఎందుకు రాలేదని ప్రశ్నించారు. పోలవరం ఎందుకు పూర్తి కాలేదన్నారు. కేంద్రంలోకి అధికారంలోకి రాగానే కడప స్టీల్ ఫ్యాక్టరీ, పోలవరం పూర్తి చేస్తామని చెప్పారు. ప్రతి ఏడాది మహిళలకు లక్ష రూపాయలు ఇస్తామన్నారు. రైతురుణమాఫీ,రైతులకు కనీస మద్దతు , 30 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు,ఉపాధి కూలీ రూ.400 కు పెంచుతామని హామీ ఇచ్చారు. అంగన్ వాడీల ఆదాయం రెట్టింపు చేస్తామని చెప్పారు. సీబీఐ చార్జ్ షీట్ లో వైఎస్సార్ పేరును కాంగ్రెస్ చేర్చలేదన్నారు. హస్తం, వైఎస్సార్ ఒక్కటేనన్నారు. కాంగ్రెస్, వైఎస్సార్ ఆలోచనలకు వ్యతిరేకంగా పనిచేయబోదన్నారు. రాజశేఖర్ యాత్ర స్ఫూర్తితోనే తాను యాత్ర చేశానని చెప్పారు. తన తండ్రికి వైఎస్సార్ మంచి స్నేహితుడు. రాజశేఖర్ రెడ్డిని చూస్తూ పెరిగిన, పాదయాత్రతో పేదల కష్టాలను చూశా. పాదయాత్రలో పేదలకు దగ్గరయ్యా. రాజశేఖర్ రెడ్డి పాలన దేశానికే ఆదర్శం. ఉమ్మడి ఏపీలో వైఎస్సార్ సేవలు మరువలేమన్నారు. మోదీ రాజ్యాంగాన్నినాశనం చేయాలని చూస్తుండని రాహుల్ విమర్శించారు. పేదలకు హక్కులు లభించేది రాజ్యాంగం వల్లేనని చెప్పారు. భారత రాజ్యాంగాన్ని మోదీ కాదు ప్రపంచంలో ఎవరూ మార్చలేరన్నారు. షర్మిల పార్లమెంట్ లో ఉండాలి.. షర్మిల నా చెల్లెలు, లోక్ సభకు పంపించాలి. ఏపీ ప్రజల ఆలోచనను ఢిల్లీ పార్లమెంట్ లో వినిపిస్తుంది. షర్మిలను సీబీఐ, ఈడీ ఏం చెయ్యలేదని చెప్పారు.సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఏపీసీసీ అధ్యక్షురాలు, ఎంపీ అభ్యర్థి వైఎస్ షర్మిల శనివారం కడపలో నిర్వహించిన భారీ బహిరంగ సభకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైఎస్ఆర్ పాదయాత్ర తన భారత్ జోడో యాత్రకు స్ఫూర్తి అని, పాదయాత్ర ద్వారా ప్రజల సమస్యలను..నేరుగా తెలుసుకోవచ్చునని వైఎస్ఆర్ తనతో చెప్పేవారని అన్నారు. తన తండ్రి రాజీవ్‌గాంధీ , వైఎస్ఆర్ సోదరుల్లా ఉండేవారని వ్యాఖ్యానించారు. వైఎస్ఆర్ ఏపీకే కాదు.. దేశానికే దారి చూపించారని కొనియాడారు.

## పీవోకే ఇండియాదే: అమిత్ షా




హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీపై కేంద్ర మంత్రి అమిత్ షా ఫైర్ అయ్యారు. నాగర్‌కర్నూల్‌లో ఇవాళ ఆయన బహిరంగ సభలో మాట్లాడుతూ.. పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ ఇండియాకే చెందుతోందని తెలిపారు. పాక్ వద్ద అణుబాంబులు ఉన్నాయని, ఆ దేశాన్ని గౌరవించాలని కాంగ్రెస్ నేతలు అంటున్నారని విమర్శించారు. పాక్ వద్ద బాంబులు ఉన్నాయని, కాబట్టి పీవోకే గురించి మాట్లాడవద్దు అని కాంగ్రెస్ నేత మణిశంకర్ అయ్యర్ పేర్కొన్న విషయాన్ని మంత్రి తెలిపారు. అణు బాంబు ఉందన్న భయంతో.. పీవోకేను వదులుకోవాలన్న ఆలోచన సరికాదు అని మంత్రి పేర్కొన్నారు. మీరు ఎవరూ ఆందోళ చెందాల్సిన అవసరం లేదని, మోదీజీ మళ్లీ ప్రధాని అవుతారని, పాక్ బుల్లెట్లకు భారీ తుపాకులతో బదులిస్తామని మంత్రి వెల్లడించారు. సర్జికల్ దాడులపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను కేంద్ర మంత్రి అమిత్ షా తప్పుపట్టారు. సర్జికల్ దాడుల్ని మోదీ ఆదేశాలతో నిర్వహించామని, ఉగ్రవాదుల్ని తుడిచి పెట్టామని పేర్కొన్నారు.

## ప్రజల మధ్య చిచ్చుపెట్టి లబ్ధి పొందాలని బిజెపి ప్రయత్నం: ప్రియాంక

దేశ ప్రజల మధ్య చిచ్చుపెట్టి లబ్ధి పొందాలని బిజెపి ప్రయత్నిస్తుందని ప్రియాంకగాంధీ అన్నారు. గడిచిన పదేళ్లలో మోదీ సర్కార్ బడా వ్యాపారుల కోసం మాత్రమే పనిచేసిందన్నారు. పేదలు, బడుగు, బలహీన వర్గాల కోసం మోదీ ప్రభుత్వం ఏనాడు పనిచేయలేదని విమర్శించారు.మోదీ తన మిత్రులకోసం రూ.16 లక్షల కోట్ల రుణాలు మాఫీ చేశారని.. పేదలకు మాత్రం మోదీ సర్కార్ చేసిందేమీ లేదన్నారు. వాస్తవాలు తెలియకుండా మీడియాను మేనేజ్ చేస్తున్నారని ఫైరయ్యారు. గత ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు ప్రజా ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారని ప్రియాంకగాంధీ అన్నారు.బీజేపీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని రద్దు చేయాలని చూస్తుందని.. బిజెపి కుట్రను అడ్డుకోవాలంటే కాంగ్రెస్ ను గెలిపించాలని ప్రియాంక గాంధీ చెప్పారు.



# సంపాదకీయం

ఆదివారం 12-05-2024

## చార్ సౌ... సాధ్యమేనా

లోక్‌సభ ఎన్నికల్లో మూడోసారి గెలిచి సత్తా చాటాలని భారతీయ జనతా పార్టీ ఆరాటపడుతోంది. 2024 ఎన్నికల్లో 400 సీట్లు గెలిచేందుకు బీజేపీ ఇప్పటికే రూట్‌మ్యాప్‌ను ప్రకటించింది. కొత్త పొత్తులు, విపక్ష నేతలను పార్టీలను చేర్చుకోవటంతో బాటు 2019లో ఓడిన స్థానాల మీద ప్రత్యేక దృష్టి పెట్టింది. 2024 సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ బరిలో నిలిచే సీట్లు 450. మోదీ చెబుతున్నట్లు బీజేపీ 370 గెలవాలంటే పోటీచేసే మొత్తం సీట్లలో ఏకంగా 82 శాతం సీట్లు గెలవాల్సి ఉంది. ఇప్పటి వరకు బీజేపీ చరిత్రలో ఆ పార్టీ 2019లో 70 శాతం సీట్లలో గెలిచింది. ఆ ఎన్నికల్లో 436 సీట్లకు పోటీ చేసి 303 సీట్లను బీజేపీ గెలుచుకోగలిగింది. పై సమీకరణాల నేపధ్యంలో బీజేపీ, దాని మిత్ర పక్షాలు కనీసం గతంలో గెలుచుకున్న సీట్లలో 60 నుంచి 70 సీట్లు కోల్పోయే పరిస్థితి నెలకొన్న నేపథ్యంలోనే బీజేపీ రెండు మెట్లు దిగి ఏపీ, ఒడిసా వంటి రాష్ట్రాల్లో పొత్తుకు సిద్ధపడింది. 2019 ఎన్నికల్లో గెలుచుకున్న303కు అదనంగా మరో 97 స్థానాలు గెలిచి, 1984లో ఇందిరాగాంధీ మరణం తర్వాత జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ సాధించిన 49% ఓట్లు, 404 సీట్ల రికార్డును తిరగరాయాలని పనిచేస్తోంది. దీనికోసం 'అబ్ కీ బార్.. చార్ సౌ కే పార్' అనే ఆకర్షణీయమైన నినాదాన్నీ ఆ పార్టీ ప్రచారం చేస్తోంది. ప్రపంచపు అతిపెద్ద ప్రజాస్వామ్య దేశపు కీలక రాజకీయ పక్షంగా బీజేపీ ఆకాంక్ష మెచ్చుకోదగినదే అయినా క్షేత్రస్థాయి వాతావరణం మాత్రం అదంత సులభం కాదనే సందేశాలు పంపుతోంది. బీజేపీకి ఆయువుపట్టుగా ఉన్న రాష్ట్రాల్లో ఉత్తరప్రదేశ్ మొదటిది. ఇక్కడి 80 లోక్‌సభ సీట్లలో 2019లో ఆ పార్టీ 62 సీట్లు గెలిచింది. నాటి ఆ మిగిలిన స్థానాల్లో బీఎస్పీ 10, ఎస్పీ 5, ఇతరులు 3 స్థానాలు గెలుచుకున్నాయి. అయితే, 2022 యూపీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 41.29 శాతం ఓట్లకే పరిమితమైంది. యూపీలో మోదీ, యోగీ చరిష్మా, అయోధ్య అంశాలు బీజేపీకి కలిసొచ్చే మాట నిజమే అయినా, ఈసారి అక్కడ సమాజ్‌వాదీ పార్టీ, కాంగ్రెస్, ఆమ్ ఆద్మీపార్టీ పొత్తుకు సిద్ధమయ్యాయి. మొత్తం 80 సీట్లలో 62 స్థానాల్లో ఎస్పీ, 17 సీట్లలో కాంగ్రెస్, 1 స్థానంలో ఆప్ పార్టీలు పోటీ చేయనున్నాయి. ఇక్కడ మాయావతి ఒంటరిగా పోటీచేయటం వల్ల 2019లో బీజేపీ సాధించిన 62 సీట్లలో కనీసం 15 సీట్లలో కోత పడే ప్రమాదం ఉంది. ఇక బీహార్ విషయానికి వస్తే.. అక్కడున్న మొత్తం 40 సీట్లలో 2019లో బీజేపీ 17, దాని నాటి మిత్రపక్షం జేడీయూ 16, లోక్‌జనశక్తి పార్టీ 6 సీట్లు సాధించాయి. అయితే, ఆ తర్వాత నితీష్ కుమార్ లాలూయాదవ్ ఆర్జేడీతో చేతులు కలిపి అసెంబ్లీ ఎన్నికల్లో నెగ్గి సీఎంగా బాధ్యతలు చేపట్టి, తాజాగా తిరిగి ఎన్డీయేలో చేరారు. ఈ గోడదూకుడు వ్యవహారం నితీష్‌తో బాటు బీజేపీకి కూడా చెడ్డపేరు తీసుకొచ్చింది. దీనికి తోడు కాంగ్రెస్, ఆర్జేడీ, వామపక్షాలతో పొత్తు పెట్టుకోవటంతో అక్కడ ఈసారి ఎన్డీయే సీట్లు సగానికి కోతపడనున్నాయని సర్వేలు చెబుతున్నాయి. ఆ పక్కనే ఉన్న జార్ఖండ్‌లో 14 సీట్లు ఉండగా, 2019లో బీజేపీకి 11, దాని మిత్రపక్షమైన ఏజేఎస్‌యు ఒక స్థానంలో గెలిచింది. 2024లో కాంగ్రెస్ 7, జేఎంఎం 5, వామపక్షాలు 2 స్థానాల్లో ఇక్కడ బరిలో దిగనున్నాయి. హేమంత్ సొరేన్ రాజీనామా తర్వాతి పరిణామాలు ఇక్కడ కాంగ్రెస్- జేఎంఎం కూటమి వల్ల బీజేపీ ఆరు సీట్లకి మించి గెలవటం కష్టమనే అభిప్రాయం ఉంది. మహారాష్ట్రలోని 48 సీట్లలో 2019లో బీజేపీ 23, శివసేన 18 స్థానాలు గెలవగా, కాంగ్రెస్, ఎంఐఎం చెరొకస్థానం, ఎన్సీపీ 4 సీట్లు గెలిచింది. కానీ, అసెంబ్లీ ఎన్నికల తర్వాత శివసేన.. కాంగ్రెస్, ఎన్సీపీతో కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేయటం, అది శివసేన చీలికతో ప్రభుత్వం పడిపోవటం జరిగింది. ఈసారి శివసేన (ఉద్ధవ్) 19, కాంగ్రెస్16, శరద్‌పవార్ఎన్సీపీ 9 స్థానాల్లో పొత్తుమీద పోటీ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఇక్కడ బీజేపీ అవకాశాలు గతంలో కంటే మెరుగుపడ్డాయని సమాచారం. ఇక ఒడిసాలో 21 సీట్లుండగా బీజేపీ-బీజేడీ పొత్తు కుదుర్చుకున్నాయి. ఇక్కడ బీజేపీ 8, బీజేడీ 13 సీట్లలో పోటీచేస్తున్నాయి కనుక ఇది బీజేపీకి విన్ విన్ డీల్ లాంటిది. ఇక పశ్చిమబెంగాల్‌లోని 42 సీట్లలో 2019లో బీజేపీ 18 సీట్లు గెలిచింది. ఈసారి మమత ఒంటరి పోరుకు సిద్ధం కావటంతో కాంగ్రెస్, వామపక్షాలతో కలిసి బరిలో దిగనుంది. ఇక్కడ బీజేపీ బలం గతంలో కంటే తగ్గే అవకాశం ఉండటం ఇండియా కూటమికి కలిసొచ్చే అంశం కావచ్చు. ఇటీవలి మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్‌లలో బీజేపీ అధికారంలోకి వచ్చిన మాట నిజమే అయినా ఆనాడు కాంగ్రెస్, బీజేపీల మధ్య ఓట్ల శాతం తక్కువే. ఈ మూడు రాష్ట్రాల్లోని 65 సీట్లలో 2019లో బీజేపీ 61 స్థానాల్లో గెలిచింది. 2024 ఎన్నికల్లో బీజేపీ ఈ మూడు రాష్ట్రాల్లో 40 సీట్లకు మించి సాధించే అవకాశం లేదని సర్వేలు చెబుతున్నాయి.ఇక.. గుజరాత్, హర్యానా, ఢిల్లీ, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్‌లలోని 52 లోక్‌సభ సీట్లుండగా, 2019లో వీటన్నిటిలోనూ బీజేపీయే గెలిచింది. కానీ, ప్రస్తుతం హిమాచల్‌లో కాంగ్రెస్ అధికారంలో ఉండటం, ఢిల్లీ, గుజరాత్‌లో కాంగ్రెస్- ఆప్‌తో పొత్తు, హర్యానాలో వీస్తున్న కాంగ్రెస్ సానుకూల పవనాల వల్ల ఈ 5 రాష్ట్రాల్లో బీజేపీ గతంలో కంటే 12 సీట్లు కోల్పోయే ప్రమాదం పొంచి ఉంది. ఇక దక్షిణాన గల తమిళనాడు, పుదుచ్చేరి, కేరళ, కర్నాటక, ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణలలో మొత్తం 128 సీట్లుండగా, 2019లో బీజేపీ కర్ణాటకలో 25, తెలంగాణలో 4 సీట్లు గెలిచింది. ఈసారి కర్ణాటకలో కాంగ్రెస్ హవా కారణంగా పది స్థానాలకు, తెలంగాణలో 4 సీట్లకే పరిమితం కానుందని సర్వేలు చెబుతున్నాయి. అయితే.. ఏపీలో జనసేన- టీడీపీ పొత్తులో 6 సీట్లు పొందినా అందులో గెలిచేది సగమే. ఈ క్రమంలో మొత్తంగా చూసినప్పుడు దక్షిణంలో బీజేపీ సొంతంగా గెలిచే సీట్లు 18 లోపే ఉండవచ్చు. తమిళనాడు, కేరళలో అది సీట్లు పొందే పరిస్థితి లేదు. మరోవైపు పంజాబ్‌లోని 13, జమ్మూ కాశ్మీర్‌లోని 6, గోవాలోని 2 .. మొత్తం 21 సీట్లలో 2019లో బీజేపీ 6, కాంగ్రెస్ 9, అకాలీదళ్ 2, నేషనల్ కాన్ఫరెన్స్ 3, ఆప్ ఒక సీటు గెలుచుకున్నాయి. ఈసారి ఇక్కడ బీజేపీకి ఒకటో రెండో పోవటం తప్ప లాభం వచ్చే అవకాశం కనిపించటం లేదు. ఈశాన్య భారతంలోని అస్సాంలో 14, మిగిలిన ఆరు రాష్ట్రాల్లోని 11 స్థానాల్లో 2019లో వీటిలో 15 సీట్లు బీజేపీ గెలవగా, 5 సీట్లు దాని మిత్రపక్షాలు గెలిచాయి. ఇక్కడ ఇంతకంటే బీజేపీ పొందటానికి ఇంకేమీ కనిపించటం లేదు.

# ఎన్నికల టైంలో డబ్బుల విడుదల..

## టీడీపీ, వైసీపీల్లో ఎవరికి ప్రయోజనం?

విజయవాడ, మే 11 ఏపీలో ఎన్నికల ముంగిట సంక్షేమ పథకాల నిధుల జమకు సంబంధించి రాజకీయం నడుస్తోంది. గతంలో జగన్ సర్కార్ అమలు చేసిన సంక్షేమ పథకాలను నిలిపివేస్తూ ఎలక్షన్ కమిషన్ ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. అయితే ఈ వ్యవహారానికి సంబంధించి లబ్ధిదారులకు నిధుల విడుదల చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ఊరటనిస్తూ హైకోర్టు ఒక్కరోజు స్టే విధించింది. శుక్రవారం ఒక్కరోజే సంక్షేమ పథకాలకు సంబంధించి బటన్ నొక్కిన నిధులవిడుదలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ విషయంలో ఎటువంటి ఆర్భాటం చేయవద్దని కూడా ఆదేశాలు జారీ చేసింది. ఇది గేమ్



చేంజర్ అవుతుందని వైసిపి భావిస్తోంది. కానీ ఇందులో ప్రభుత్వ చిత్తశుద్ధి లేదని.. సంక్షేమ పథకాల విషయంలో ప్రజల అభిప్రాయం మారిందని.. ప్రభుత్వానికి అమలు చేయాలని ఉద్దేశం ఉంటే.. ఎన్నికల నోటిఫికేషన్ ముందే అమలు చేసి ఉండేదని విపక్షాలు చెప్పుకొస్తున్నాయి.గత ఐదు సంవత్సరాలుగా జగన్ సంక్షేమ తారకమంత్రాన్ని నమ్ముకున్నారు. రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారు. కానీ చాలా వరకు పథకాల్లో లబ్ధిదారుల సంఖ్యలో కోత విధిస్తున్నారు. ఏడాదికేడాది సంక్షేమ పథకాల లబ్ధిదారుల సంఖ్య తగ్గుముఖం పడుతోంది. కానీ గణాంకాలను చూస్తూ తమది సంక్షేమ ప్రభుత్వమని వైసిపి నేతలు చెప్పుకొస్తూ వచ్చారు. సంక్షేమ పథకాల అమలు విషయంలో గత ఐదేళ్లుగా ఆర్థిక ఇబ్బందులు ఎదురయ్యాయి. పరిమితికి మించి రాష్ట్ర ప్రభుత్వం అప్పులు చేస్తూ వచ్చింది. ఇప్పుడు చివరి ఏడాదికి వచ్చేసరికి రుణ పరిమితి దాటిపోయింది. సంక్షేమ పథకాల అమలుకు ఇబ్బందికర పరిస్థితులు ఎదురయ్యాయి. మరోవైపు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి.. రాష్ట్రంలో టిడిపి కూటమిలోకి చేరింది. దీంతో కేంద్రం నుంచి సహాయ నిరాకరణ సైతం ఎదురయ్యింది.ఈ ఏడాది సంక్రాంతి నుంచి జగన్ బటన్ నొక్కిన పథకాలకు సంబంధించి.. చాలా వాటికి నిధులు జమ కాలేదు. దీంతో లబ్ధిదారుల్లో ఒక రకమైన ఆందోళన నెలకొంది. వైయస్సార్ ఆసరా, విద్యా దీవెన, రైతులకు ఇన్పుట్ సబ్సిడీ వంటి వాటి విషయంలో లబ్ధిదారులకు ఎదురుచూపు తప్పలేదు. ఎప్పుడో నెలల ముందు ఈ పథకాలకు సంబంధించి జగన్ బటన్ నొక్కారు. కానీ నిధులు జమ కాలేదు. అటు ఎన్నికల నిబంధనలతో.. ఈ సంక్షేమ పథకాల అమలు విషయంలో ఈసీ ఆంక్షలు విధించింది. అయితే దీని వెనుక తెలుగుదేశం హస్తం ఉందని వైసిపి ఆరోపించడం ప్రారంభించింది. అయితే ఎన్నికల నోటిఫికేషన్ కు నెలల ముందు బటన్ నొక్కిన పథకాలకు నిధులు జమ కాకపోవడం ఏమిటన్న ప్రశ్న ఉత్పన్నమైంది. తెలుగుదేశం పార్టీ సైతం ఇదే విషయం లేవనెత్తింది. అయితే సంక్షేమ పథకాల అమలు విషయములో జగన్ కు క్రెడిబిలిటీ ఉండడంతో ఎక్కువ శాతం మంది ప్రజలు నమ్ముతూ వచ్చారు. అదే సమయంలో ప్రభుత్వ వ్యతిరేక వర్గాలు, బాధిత వర్గాలు మాత్రం.. పథకాల అమలు విషయంలో ప్రభుత్వ చిత్తశుద్ధిని శంకిస్తున్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే బటన్ నొక్కిన రెండు మూడు రోజుల్లో నిధులు జమ చేసేది అని చెప్పుకొస్తున్నారు.

# పోస్టల్ బ్యాలెట్..




## ఎవరికి లాభం.. ఎవరికి నష్టం

విజయవాడ, మే 11 ఏపీ రాజకీయాలు సెగలు పుట్టిస్తున్నాయి. అధికార, ప్రతిపక్ష కూటమిల మధ్య గట్టి యుద్ధమే నడుస్తోంది. మరోసారి అధికారమే లక్ష్యంగా వైసిపి అధినేత జగన్ పావులు కదుపుతున్నారు. వ్యూహాలు రూపొందిస్తున్నారు. ఎలాగైనా జగన్ ను అధికారం నుంచి దూరం చేయాలని చంద్రబాబుతో పాటు పవన్ కళ్యాణ్ వ్యూహరచన చేస్తున్నారు. బిజెపి మద్దతుతో ముందుకు సాగుతున్నారు. ఈ క్రమంలో ప్రతి ఓటు కీలకంగా మారింది ముఖ్యంగా ఈసారి ఉద్యోగుల బ్యాలెట్ ఓటు ప్రాధాన్యత అంశంగా మారింది. పార్టీల గెలుపోటములను నిర్దేశించనుంది.ఏపీలో హోరా హోరీ ఫైట్ నేపథ్యంలో బ్యాలెట్ ఓటు కీలకంగా మారనుంది. తక్కువ ఓట్లతో గెలుపొటములు ఉంటాయని నిపుణులు భావిస్తున్న తరుణంలో బ్యాలెట్ ఓటు కీలక భూమిక పోషించనుంది. పోస్టల్ బ్యాలెట్ ఓట్లు డిసైడింగ్ ఫ్యాక్టర్ గా మారనున్నాయి. అందుకే పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ కి ఎన్నడూ లేనంత ప్రాధాన్యత పెరిగింది. ఉద్యోగ, ఉపాధ్యాయులు ఈసారి శత శాతం ఓట్లు వేయడానికి మొగ్గు చూపించారు.ఈనెల 13న పోలింగ్ జరగనున్న సంగతి తెలిసిందే. నాడు విధి నిర్వహణలో ఉండే ప్రభుత్వ ఉద్యోగుల కోసం నిర్వహించిన పోస్టల్ బ్యాలెట్ల ఓటింగ్ దాదాపు ఆరు రోజులు పాటు కొనసాగింది. ఈనెల నాలుగున ప్రారంభమైన ఓటింగ్ 10వ తేదీ వరకు కొనసాగుతూనే ఉంది. ఉపాధ్యాయులతో పాటు వివిధ శాఖల్లో పని చేస్తున్న లక్షలాదిమంది ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. వీరితోపాటు 85 ఏళ్లు నిండిన వయోవృద్ధుల కోసం హోం ఓటింగ్ ఈసారి నిర్వహించారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ తీరు చూస్తే ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు అధికార వైసీపీ పై ఉన్న అసహనం, ఆగ్రహం స్పష్టంగా కనబడింది. ఇప్పటివరకు అన్ని వర్గాలు తమ వైపు ఉన్నారని భావించిన వైసీపీకి గట్టి షాక్ తగిలింది.అటు పోస్టల్ బ్యాలెట్ ఓట్లతో వైసిపి పై ఉన్న సానుకూలత క్రమేపి తగ్గుముఖం పడుతోంది. సోషల్ మీడియాలో సైతం వ్యతిరేక విశ్లేషణలు ప్రారంభమయ్యాయి. ఉద్యోగ ఉపాధ్యాయ ఓట్లన్నీ తమకేనని నిన్న మొన్నటి వరకు ధీమాగా ఉన్న అధికార పార్టీ ఇప్పుడు చేతులెత్తేసింది. సమయానికి జీతాలు ఇవ్వకుండా ఉద్యోగులను తిప్పలు పెట్టారని.. టీచర్లకు వైన్ షాపుల వద్ద డ్యూటీలు వేశారని.. వారితో పాఠశాలల్లో మరుగుదొడ్లు కడిగించారని.. అన్ని శాఖల ఉద్యోగుల స్వేచ్ఛను హరించినందుకు.. తమ ఆగ్రహం పోస్టల్ బ్యాలెట్ ఓట్ల రూపంలో ఉద్యోగ ఉపాధ్యాయులు చూపించారని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో ఏపీలో 2,38,468 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు నమోదయ్యాయి. 2024 ఎన్నికల్లో మే 4 నుంచి 8వ తేదీ వరకు 4,32,222 మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేశారు. దాదాపు 5లక్షల ఓట్లు దాటతాయని అంచనా వేస్తున్నారు. శుక్రవారం సాయంత్రానికి పూర్తి లెక్కలు వెలువడే అవకాశం ఉంది.రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఐదు రోజులుగా నియోజకవర్గ కేంద్రాల్లో, జిల్లా కేంద్రాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ సెంటర్లలో క్యూలైన్లలో నిలబడి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకున్నారు. పలు ప్రాంతాల్లో ఉద్యోగుల ఓట్లు గల్లంతు కావడంతో స్పాట్‌లో రిజిస్ట్రేషన్ చేసి ఓటు వేయడానికి ఈసీ ఉత్తర్వులు జారీ చేసింది. 8వ తేదీ వరకు 4,32,222 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు.స్పష్టంగా చెప్పాలంటే పోస్టల్ బ్యాలెట్ లలో టిడిపి కూటమిదే పైచేయిగా కనిపిస్తోంది.అధికారంలోకి వస్తే వారం రోజుల్లో సిపిఎస్ రద్దు చేస్తానని జగన్ విపక్షనేతగా హామీ ఇచ్చారు. కానీ అధికారంలోకి వచ్చాక మాట మార్చారు. తన పాలన 30 నెలలు గడిచిన తర్వాత.. ప్రభుత్వముఖ్య సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి ద్వారా క్షమించండి అని జగన్ ప్రకటించారు. అదో సాంకేతిక అంశమని.. తెలియకుండా హామీ ఇచ్చానని.. తప్పయిపోయిందని ప్రకటన చేయించారు. గత ప్రభుత్వం ఇచ్చిన రాయితీలు, వసతులను సైతం రద్దు చేశారు. జీతాలు సైతం సక్రమంగా చెల్లించలేదు. ఇవన్నీ ప్రతికూలత చూపాయి. మరోసారి జగన్ అధికారంలోకి వస్తే ఉద్యోగ,ఉపాధ్యాయుల ఉనికి ప్రశ్నార్థకం అవుతుందన్న ఆందోళన సర్వత్ర వ్యక్తమవుతోంది. అందుకే ఈసారి పోస్టల్ బ్యాలెట్ ఓట్లలో స్పష్టమైన మార్పు కనిపిస్తోంది. అధికార పార్టీపై ఉన్న వ్యతిరేకత.. కూటమి వైపు ఉద్యోగ, ఉపాధ్యాయులు మొగ్గు చూపినట్లు స్పష్టమవుతోంది.

# రోజా వర్సెస్ జబర్దస్త్ టీమ్

తిరుపతి, మే 11 సినిమాలు తగ్గిపోయాక.. టీవీ షోలను నమ్ముకుని చాలా కాలం గడిపారు మంత్రి రోజా.. తనకు గుర్తింపు తెచ్చిన సినీ ఇండస్ట్రీపై సీఎం జగన్ పెత్తనం చేయాలని చూసినా .. ఆమె ప్రేక్షకపాత్రకే పరిమితమయ్యారు. రాజకీయాల్లో ఐరన్ లెగ్ అని బ్రాండ్ వేయించుకున్న ఆమె ఎట్టకేలకు మినిస్టర్ అవ్వగలిగారు. మరోసారి నగరి బరిలో దిగిన రోజా ఎప్పటిలాగే తన వివాదాస్పద వ్యాఖ్యలతో ట్రోల్ అవుతున్నారు. ఇటీవల ఎన్నికల ప్రచారాల్లో సినీ నటులకు ధీటుగా ఫోకస్ అవుతున్నారు టీవీ స్టార్లు ముఖ్యంగా జబర్దస్త్ ఫేంలు తమ పంచ్ డైలాగ్‌తో ఆకట్టుకుంటున్నారు. ఆ క్రమంలో పవన్ అభిమాని హైపర్ ఆదిని చిన్నచూపు చూస్తూ రోజా చేసిన వ్యాఖ్యలు పెద్ద కాంట్రవర్సీకే దారితీస్తున్నాయి.మినిస్టర్ రోజా టీడీపీతో పొలిటికల్ ఎంట్రీ ఇచ్చిన మాజీ హీరోయిన్ రోజా .. టీడీపీలో ఆమె అడుగుపెట్టారో లేదో చంద్రబాబుపై అలిపిరి వద్ద బాంబు దాడి జరిగింది. ఆ తర్వాత 2004 ఎన్నికల్లో టీడీపీ ఓడిపోయింది. అప్పటికి 9 ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు మాజీ అయ్యారు. తర్వాత కాంగ్రెస్ వరుసగా రెండో సారి అధికారంలోకి రావడంతో రోజా వైఎస్ పంచకు చేరారు. పాపం అదే సమయంలో హెలికాప్టర్ ప్రమాదంలో ఆయన దివంగతులయ్యారు. ఆ ఎఫెక్ట్‌తో రోజాకు ఐరెన్ లెగ్ టాగ్ లైన్ వచ్చేసింది.తర్వాత జగన్ బాటపట్టి 2014లో తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచిన రోజా .. వైసీపీ అధికారంలోకి రాకపోవడంతో జబర్దస్త్ షోలు చేసుకుంటూ గడిపేశారు .. సినిమాల కంటే జబర్దస్త్ షోలతోనే ఆమె పాపులర్ అయ్యారన్న టాక్ ఉంది ? వైసీపీ ప్రతిపక్షంలో ఉన్నప్పటి నుంచి టీడీపీ, జనసేనలను టార్గెట్ చేయడమే పనిగా పెట్టుకున్నారామె.. మరీముఖ్యంగా జగన్ మెప్పుకోసం జనసేనానిపై ఒంటికాలితో లెగుస్తుంటారు? పీకే పవర్‌స్టార్ అసలు పార్టీ ఎందుకు పెట్టారో అర్థం కాదని .. చంద్రబాబు వేసిన కుక్క బిస్కెట్ల కోసం పవన్ తోక ఊపుకుంటూ వెళ్లారని యద్దేవా చేస్తుంటారు.జనసేనానిపై రోజా వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు జబర్దస్త్ ఫేం హైపర్ ఆది .. ప్రస్తుతం కూటమి అభ్యర్థులకు మద్దతుగా మద్దతు కూడ చేస్తున్న ఆది.. పవన్ గురించి మాట్లాడే అర్హత లేని వారు కూడా మాట్లాడుతున్నారని కౌంటర్ ఇచ్చారు. పవన్ వ్యక్తిత్వాన్ని ఆకాశానికెత్తేస్తూ మాట్లాడారు. పవన్‌కళ్యాణ్ కులాన్ని తాకట్టుపెట్టారనడాన్ని తప్పుపట్టారు. రోజాకు పవన్ సైతం గట్టిగానే కౌంటర్ ఇచ్చారు. యువగళం సభలో డైమంట్ రాణి అని యద్దేవా చేశారు.ఆ క్రమంలో హైపర్ ఆది ఎన్నికల ప్రచారంలో వైసీపీ మంత్రులకు తమ శాఖలేవో తెలియదని వ్యాఖ్యానించారు. దానిపై స్పందించిన రోజా.. పాపం చిన్న ఆర్టిస్టులు.. చిన్న చిన్న షోలు. పాత్రలు చేసుకొనేవారని తెగ జాలి కురిపించారు. వారిపై ఎందుకు ఈ ప్రతాపాలు.. వారి వెనుక ఎవరు ఉండి ఇవన్నీ అనిపిస్తున్నారో వారిని అనాలి. ఎన్నికల సభల్లో చిన్న చిన్న ఆర్టిస్టులను పిలిచి మాట్లాడించుకొనే పరిస్థితికి పవన్ దిగజారిపోయారని వారు కూడా మెగా కుటుంబంతో విరోధం పెట్టుకుంటే ఇండస్ట్రీలో లేకుండా చేస్తారేమో అన్న భయంతో ఏది మాట్లాడమంటే అది మాట్లాడుతున్నారని చెప్పుకొచ్చారు. మంత్రులకు అసలు శాఖలే తెలియవు అని అంటే.. ఇండస్ట్రీని తొక్కేయడానికి జగన్ చూస్తున్నారన్న విమర్శలున్నాయి. సినిమా టికెట్ల వ్యవహారంలో చిరంజీవి, మహేష్‌బాబు, ప్రభాస్ వంటి స్టార్ హీరోలు తనకు కలవడానికి వచ్చినప్పుడు జగన్ వ్యవహరించిన తీరు వివాదాస్పదమైంది.. దానిపై ఇప్పటికీ సినీ ప్రముఖులు విమర్శలు గుప్పిస్తూనే ఉన్నారు ? తాజాగా భారతీయుడు లాంటి మెగా హిట్లు నిర్మించిన ప్రొడ్యూసర్ ఏ ఎం రత్నం కూడా జగన్‌ని టార్గెట్ చేశారు. సినిమా పరిశ్రమ తొక్కాలని జగన్ ప్రభుత్వం ప్రయత్నించిందని రత్నం ఆరోపించారు.మరోవైపు హైపర్ ఆదిపై రోజా చేసిన వ్యాఖ్యలతో ఆమె అందరికీ టార్గెట్ అవుతున్నారు. జబర్దస్త్ ఫేమ్ ఆర్.పి. ఆమెపై ఒక రేంజ్లో విరుచుకుపడ్డారు. యువరాణి రోజా గొప్ప నటా? ఆస్కార్ అవార్డులు కొట్టిందా? కనీసం గెటప్ శీను , ఆది, సుధీర్ వంటి నటుల కోవలో స్కిట్స్ చేయగలదా? అని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. రోజా మాకు గౌరవం ఇస్తే .. మేము గౌరవిస్తాం. తమని చిన్న నటులని చులకన భావనతో మాట్లాడటం రోజాకు ఎంత మాత్రం తగదని హెచ్చరించారు.

# విశాఖ లో ఎవరి ధీమా వారిదే

విశాఖపట్టణం, మే 11 దేశవ్యాప్తంగా గుర్తింపు ఉన్న పార్లమెంట్ స్థానాల్లో విశాఖ ఒకటి. పర్యాటకంగా గుర్తింపు పొందింది విశాఖ నగరం. విశాఖ స్టీల్ ప్లాంట్ తో పాటు కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు విశాఖలో ఎక్కువగా ఉన్నాయి. సుదీర్ఘ తీర ప్రాంతం ఈ నగరం సొంతం. అందుకే జాతీయ స్థాయిలో గుర్తింపు సాధించింది విశాఖ నగరం. అందుకే ఇక్కడ పాగా వేసేందుకు అన్ని పార్టీలు ప్రయత్నాలు చేస్తున్నాయి. ప్రస్తుతం ఇక్కడ సార్వత్రిక ఎన్నికలు హోరాహోరీగా సాగుతున్నాయి. గెలుపు సైతం ప్రతిష్టాత్మకంగా మారుతోంది.వైసిపి అనూహ్యంగా మంత్రి బొత్స సత్యనారాయణ సతీమణి ఝాన్సీ లక్ష్మి బరిలో దించింది. కూటమి అభ్యర్థిగా టిడిపి నుంచి భరత్ పోటీ చేస్తున్నారు. వాస్తవానికి పొత్తులో భాగంగా ఈ సీటును బిజెపి కోరుకుంది. ఆ పార్టీకి చెందిన రాజ్యసభ మాజీ సభ్యుడు జీవీఎల్ నరసింహం అయితే కొన్నేళ్లుగా సాగరనగరంలో కార్యకలాపాలు ప్రారంభించారు. ఉత్తరాది రాష్ట్రాల ప్రజలు అధికంగా ఉండడం, పొత్తులో భాగంగా ఈ సీటును బిజెపికి టిడిపి విడిచి పెట్టడం ఆనవాయితీగా వస్తోంది. అయితే గత ఎన్నికల్లో ఎంపీగా పోటీ చేసిన భరత్ తక్కువ మెజారిటీతో ఓడిపోయారు. గత ఐదు సంవత్సరాలుగా పార్లమెంట్ స్థానం పరిధిలో టిడిపి బలోపేతానికి కృషి చేస్తూ వచ్చారు. పైగా నందమూరి బాలకృష్ణ చిన్నల్లుడు. అందుకే ఈ సీట్ ను వదులుకునేందుకు టిడిపి ఇష్టపడలేదు. పైగా పొత్తును వ్యతిరేకించిన జీవీఎల్ కు అవకాశం లేకుండా చేయాలని భావించారు. అందుకే విశాఖ బదులు అనకాపల్లి పార్లమెంట్ స్థానాన్ని బిజెపికి కేటాయించి.. సీఎం రమేష్ అభ్యర్థిత్వాన్ని ఆమోదించారు.విశాఖ పార్లమెంట్ స్థానం పరిధిలో ఏడు అసెంబ్లీ సీట్లు ఉన్నాయి. విశాఖ నగరంలోని నాలుగు నియోజకవర్గాలు, గాజువాక, భీమిలితోపాటు విజయనగరం జిల్లా శృంగవరపుకోట నియోజకవర్గం విశాఖ లోక్ సభ పరిధిలో ఉన్నాయి. ఇక్కడ తన భార్యను గెలిపించేందుకు మంత్రి బొత్స సత్యనారాయణ సర్వ శక్తులు ఒడ్డుతున్నారు. అయితే విశాఖ నగరానికి సంబంధించి దక్షిణ నియోజకవర్గంలో వైసిపి బలంగా కనిపిస్తోంది. ఉత్తరంలో సైతం ఆ పార్టీకి ఎడ్జ్ ఉంది. తూర్పులో మాత్రం టిడిపి బలంగా ఉంది. గాజువాకలో టిడిపికి అనుకూలంగా ఉంది. భీమిలిలో భారీ మెజారిటీ దక్కే ఛాన్స్ కనిపిస్తోంది. శృంగవరపుకోట నియోజకవర్గంలో అధికార పార్టీ ఎమ్మెల్సీ భార్యతో పాటు మెజారిటీ క్యాడర్ టిడిపి వైపు మొగ్గు చూపింది. దీంతో అక్కడ వైసిపి గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటోంది. అయితే గతంలో తక్కువ ఓట్ల మెజారిటీతో ఓడిపోవడం భరత్ వైపు సానుభూతి కనిపిస్తోంది.బొత్స ఝాన్సీ లక్ష్మి బలమైన సామాజిక వర్గానికి చెందినవారు కావడం.. మంత్రి బొత్స కు ఎలక్షన్ క్యాంపెయిన్ తెలియడం వంటి కారణాలతో ఈ సీటు హాట్ గామారింది. ఇరు పార్టీలు గెలుపును ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. గత ఎన్నికల్లో ఎనిమిది వేల ఓట్లతోనే వైసిపి ఈ స్థానాన్ని గెలుచుకుంది. అప్పట్లో జనసేన అభ్యర్థిగా పోటీ చేసిన జెడి లక్ష్మీనారాయణ రెండున్నర లక్షల ఓట్లు సొంతం చేసుకున్నారు. అయితే ఇప్పుడు జనసేనతో పొత్తు, మరోవైపు ఉత్తరాది రాష్ట్రాల ప్రజలు బిజెపి కూటమి వైపు మొగ్గుచూపుతుండడంతో.. సునాయాస విజయం దక్కించుకోవచ్చని టిడిపి భావిస్తోంది. అదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, విశాఖ రాజధాని వంటి అంశాలతో తమకు మొగ్గు ఉందని వైసీపీ నేతలు చెబుతున్నారు. మరి ప్రజల అభిప్రాయం ఎలా ఉందో చూడాలి. జూన్ 4న ఫలితం వెల్లడయ్యే వరకు వేచి చూడక తప్పదు.

# బిజీ బిజీగా చంద్రబాబు

తిరుపతి, మే 11 చంద్రబాబు పని రాక్షసుడు అన్న పేరు ఉంది. రాజకీయంగా చివరి నిమిషం వరకు ఆయన పోరాడుతారు. ఎన్నికల్లో టిడిపిని అధికారంలోకి తీసుకొచ్చేందుకు ఆయన చేస్తున్న ప్రయత్నాలు అన్ని ఇన్ని కావు. ఏడుపదుల వయసులో కూడా క్షణం తీరిక లేకుండా గడుపుతున్నారు. ఒకవైపు ఎన్నికల ప్రచార సభలు, మరోవైపు భాగస్వామ్య పక్షాల నేతలతో కలిసి వేదికలు పంచుకోవడం, ఎన్నికల వ్యూహాలు.. ఇలా ఆ వయసులో కూడా కష్టపడి పని చేస్తున్నారు చంద్రబాబు. ఈరోజు ఒక్కరోజే ఉండి, ఏలూరు, గన్నవరం, మాచర్ల, ఒంగోలు నియోజకవర్గాల్లో జరిగే ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు పాల్గొని ఉన్నారు. అంటే రాష్ట్రంలోని మూడు ప్రాంతాలను టచ్ చేయనున్నారు.ఈ ఎన్నికలు తెలుగుదేశం పార్టీకి జీవన్మరణ సమస్యలాంటివి. అందుకే చంద్రబాబు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. వయస్సును లెక్కచేయకుండా గట్టిగానే కృషి చేస్తున్నారు. ఇప్పటివరకు 82 ప్రజాగళం సభల్లో చంద్రబాబు పాల్గొన్నారు. ఈరోజు 5చోట్ల, రేపు మూడు చోట్ల ప్రజాగళం సభల్లో చంద్రబాబు పాల్గొంటారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా 90 సభల్లో పాల్గొన్నట్లు అవుతోంది. చిత్తూరు జిల్లా పలమనేరులో మార్చి 27న ప్రజాగళం సభ ప్రారంభమైంది. రేపటి సభలతో తను అనుకున్న లక్ష్యాన్ని చంద్రబాబు చేరుకోనున్నారు.అయితే చంద్రబాబు ఈ వయసులో కూడా ఉత్సాహంగా సభల్లో పాల్గొనడం ప్రత్యర్థుల అభినందనలు సైతం అందుకుంటున్నారు. అయితే ఒక్క ప్రజాగళం సభలే కాదు.. ప్రధాని మోదీ, అమిత్ షా, పవన్ కళ్యాణ్ తో సైతం వేదికలు పంచుకున్నారు. ప్రైవేట్ కార్యక్రమాలు ఉండనే ఉన్నాయి. సీట్ల సర్దుబాటు, ఓట్ల బదలాయింపు వ్యూహాల్లో సైతం చంద్రబాబు క్షణం తీరిక లేకుండా గడిపారు. అయితే టిడిపి కూటమి అధికారంలోకి రాబోతుందని ప్రజల్లోకి సంకేతం పంపడం, టిడిపి శ్రేణుల్లో ధైర్యం నింపడం వంటి వాటిలో చంద్రబాబు కొంత వరకు సక్సెస్ అయ్యారు. అయితే అన్నింటికీ మించి 50 రోజుల వ్యవధిలో 90 సభల్లో పాల్గొనడం ఆషామాషీ విషయం కాదు. ఈ విషయంలో చంద్రబాబుకు అభినందించక తప్పదు.



# కోటీశ్వరులు... క్రిమినల్స్...

విజయవాడ, మే 11 ధ్రప్రదేశ్‌లో ఎన్నికల చివరి అంకానికి చేరుకోవడంతో పార్టీల గుట్టు బయటపడింది. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు దాదాపు 94 శాతం మంది కోటీశ్వరులే. ప్రధాన పార్టీల తరపున దాదాపు 604 మంది రేసులో ఉన్నారు.వారిలో వైసీపీ, టీడీపీ, జనసేన తరపున 307 మంది ఉన్నారు. వైసీపీ తరపున -165 మంది, టీడీపీ నుంచి -134, జనసేన నుంచి -18, బీజేపీ నుంచి ఎనిమిది, కాంగ్రెస్ నుంచి -79 మంది, సీపీఎం, సీపీఐ నుంచి ఒకొక్కరు చొప్పున కోటీశ్వరులున్నారు.అన్ని పార్టీల అభ్యర్థుల సగటు ఆస్తి యావరేజ్ ఎనిమిది కోట్ల రూపాయలుగా పేర్కొంది. అధికార వైసీపీ, విపక్ష టీడీపీ అభ్యర్థులు కోట్లకు పడగలెత్తినవాళ్లనని అసోషియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్-ఏడీఆర్ తన నివేదికలో వెల్లడించింది. అత్యధిక ఆస్తులున్న అభ్యర్థుల్లో టీడీపీ అధినేత చంద్రబాబుకు-931 కోట్లు, మాజీ మంత్రి నారాయణకు- 824 కోట్లు, సీఎం జగన్‌కు- 757 కోట్లతో మూడో ప్లేస్‌లో నిలిచారు.ఇక సీఎం జగన్ కుటుంబానికి ఏడాదికి 73 కోట్ల రూపాయలు ఆదాయం ఉంది. జగన్ ఒక్కరికే ఏడాదికి 57 కోట్ల ఆదాయం వస్తుందని పేర్కొంది. సెకండ్ ప్లేస్‌లో టీడీపీ అభ్యర్థి జనార్థన్‌రెడ్డి 37 కోట్లు, వైసీపీ అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి ఫ్యామిలీకి 34 కోట్ల ఆదాయం వస్తున్నట్లు అందులో ప్రస్తావించింది.మొత్తం అసెంబ్లీకి పోటీ చేస్తున్న 543 మంది అభ్యర్థులపై క్రిమినల్ కేసులు వున్నాయి. వాటిలో 374 మందిపై తీవ్రమైన క్రిమినల్ కేసులు ఉన్నాయి. 2019 ఎన్నికల్లో క్రిమినల్ కేసులున్నవారి సంఖ్య 331 కాగా, ఇప్పుడు ఆ సంఖ్య పెరిగింది.తీవ్రమైన క్రిమినల్ కేసులకు సంబంధించి గత ఎన్నికల్లో 220 మందిపై కేసులుండగా, ఇప్పుడు ఆ సంఖ్య 374కు చేరింది. అందులో వైసీపీ నుంచి 87 మంది, టీడీపీ-42, జనసేన -10, బీజేపీ-8, సీపీఎం, సీపీఐ ఐదుగురు అభ్యర్థులపై క్రిమినల్ కేసులున్నాయి.

# మంగళగిరిలో ఓటు 4 వేలు...

గుంటూరు, మే 11, వైసిపి గట్టి పట్టుదలతోనే ఉంది. రాష్ట్రంలో అధికారంలో రావడంతో పాటు కూటమి కీలక నాయకులు ఓడిపోవాలన్న కసితో పని చేస్తోంది. కుప్పంలో చంద్రబాబు, పిఠాపురంలో పవన్, మంగళగిరిలో లోకేష్ ను ఓడించాలని గట్టిగానే ప్రయత్నం చేస్తోంది. గత ఐదేళ్లుగా ఆయా నియోజకవర్గాలపై వైసీపీ కీలక నేతలు ఫోకస్ పెట్టారు. ఎట్టి పరిస్థితుల్లో ఆ ముగ్గురు నేతలు అసెంబ్లీ గేటు ను కూడా తాకకూడదని జగన్ భావిస్తున్నారు. అందులో భాగంగానే వై నాట్ 175 అన్న నినాదాన్ని బయటకు తీశారు. వై నాట్ కుప్పం, వై నాట్ పిఠాపురం, వై నాట్ మంగళగిరి అన్న నినాదాన్ని హోరెత్తించారు. అయితే రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికలు జరుగుతుండడంతో నిర్దిష్టమైన నియోజకవర్గాల్లో పూర్తిస్థాయి దృష్టి పెట్టడం సాహసమే. అందుకే ఈ మూడు రోజుల పాటు ప్రజలకు తాయిలాలు ఇచ్చి.. తమ వైపు తిప్పుకోవాలని వైసీపీ ప్రయత్నాలు చేస్తోందని కూటమి పార్టీలు ఆరోపిస్తున్నాయి.చంద్రబాబుతో పాటు పవన్ ఓడించడం దాదాపు అసాధ్యమని వైసిపి ఒక నిర్ణయానికి వచ్చింది. ఆ ఇద్దరు నేతల మెజారిటీని తగ్గించాలని మాత్రమే ప్రయత్నిస్తోంది. అయితే మంగళగిరిలో లోకేష్ ను ఓడించి ఆయన రాజకీయ జీవితాన్ని దెబ్బతీయాలని భావిస్తోంది. గత ఎన్నికల్లో సిట్టింగ్ మంత్రిగా ఉన్న లోకేష్ మంగళగిరి నుంచి పోటీ చేసి ఓడిపోయారు. మంగళగిరిలో టిడిపి గెలిచిన దాఖలాలు లేవు. టిడిపి ఆవిర్భావం తర్వాత ఒక్కసారి మాత్రమే ఆ పార్టీ గెలిచింది. ఆ నియోజకవర్గాన్ని లోకేష్ ఎంచుకోవడం ఒక సాహస ప్రక్రియ. అయితే గత ఎన్నికల్లో ఓడిపోయిన లోకేష్ పై నియోజకవర్గంలో సానుభూతి కనిపిస్తోంది. అయితే ఆ సానుభూతిని సామాజిక కోణంలో దెబ్బతీయాలని వైసీపీ భావిస్తోంది. పద్మశాలి వర్గానికి చెందిన మురుగుడు లావణ్యను అభ్యర్థిగా ఎంపిక చేశారు జగన్.అయితే మంగళగిరి నియోజకవర్గంలో లోకేష్ పై సానుభూతి వ్యక్తం అవుతుండడంతో.. దానిని అధిగమించే ప్రయత్నం చేస్తోంది వైసిపి. ఓటుకు నాలుగువేల రూపాయల చొప్పున చెల్లిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఆపై పెద్ద ఎత్తున మద్యం పంపిణీకి సైతం వైసీపీ సిద్ధమైనట్లు తెలుస్తోంది. ప్రస్తుతం లోకేష్ రాష్ట్రవ్యాప్తంగా కూటమి తరపున ప్రచారం చేస్తున్నారు. కానీ లోకేష్ తరఫున మంగళగిరిలో ఇతర నేతలు ప్రచార బాధ్యతలు తీసుకున్నారు. ఇదే అదునుగా లోకేష్ ను ఓడించాలని వైసిపి తెగ ప్రయత్నాలు చేస్తున్నట్లు కూటమి నేతలు ఆరోపిస్తున్నారు. అందుకే ఎలక్షన్ కమిషన్ నిఘా పెంచాలని కోరుతున్నారు. వైసీపీ ఎన్ని రకాల ప్రయత్నాలు చేసినా మంగళగిరిలో లోకేష్ అత్యధిక మెజారిటీతో గెలవడం ఖాయమని తెలుగుదేశం పార్టీతో పాటు కూటమి శ్రేణులు భావిస్తున్నాయి. అయితే అక్కడ ఫలితం ఎలా వస్తుందో చూడాలి.

# కాళ్ల బేరానికి మాల్దీవులు...

న్యూఢిల్లీ, మే 11ఈ ఏడాది ప్రారంభంలో భారత ప్రధాని నరేంద్రమోదీ లక్ష్యద్వీప్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా మాల్దీవుల మంత్రులు మోదీపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసింది. దీని తర్వాత రెండు దేశాల మధ్య దౌత్యపరమైన విభేదాలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో ఆ దేశ విదేశాంగ మంత్రి మూసా జమీర్ భారత్‌కు వచ్చారు. 'మోదీపై తమ దేశ మంత్రులు చేసిన వ్యాఖ్యలు ప్రభుత్వ అభిప్రాయం కాదని పేర్కొన్నారు. అలా జరిగి ఉండాల్సింది కాదని తెలిపారు. పొరపాటు జరిగిందన్నారు. ఇంకోసారి ఇలాంటివి పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ విషయంలో అపార్థాలు చోటుచేసుకున్నాయని, ఇప్పుడు ఆ దశను దాటేశామని పేర్కొన్నారు. భారత్?మాల్దీవుల ప్రభుత్వాలు జరిగిన విషయాన్ని అర్థం చేసుకున్నాయి అని వెల్లడించారు.ఈ ఏడాది జనవరిలో ప్రధాని మోదీ లక్ష్యద్వీప్‌లో పర్యటించారు. కొంతసేపు సముద్రం ఒడ్డున సేదతీరారు. అనంతరం సముద్రంలో స్నార్కెలింగ్ చేశారు. సాహసాలు చేయాలనుకునేవారు తమ లిస్ట్‌లో లక్ష్యద్వీప్‌ను చేర్చుకోవాలని సూచించారు. ఈమేరకు అక్కడి ఫొటోలను సోషల్ మీడియాలో పోస్టు చేశారు. ఈ పర్యటనతో స్థానిక పర్యాటక రంగానికి మరింత ప్రోత్సాహం వస్తుందని పలువురు నెటిజన్లు అభిప్రాయపడ్డారు.మోదీ పర్యటను మాల్దీవులు మంత్రులు జీర్ణించుకోలేకపోయారు. మోదీ పర్యటన, ఆయన చేసిన ట్వీట్ ప్రభావం తమ దేశ పర్యాటకరంగంపై పడుతుందని భావించి అక్కసు వెళ్లగక్కారు. పర్యాటకంగా మాల్దీవులతో పోలిస్తే లక్ష్యద్వీప్‌లో ఎన్నో సమస్యలు ఉన్నాయని పోస్టు పెట్టారు. దీంతో సోషల్ మీడియాలో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది.భారత్‌పై మాల్దీవుల మంత్రులు చేసిన వ్యాఖ్యలు రెండు దేశాల సంబంధాలపై ప్రభావం చూపాయి. ఏకంగా భారతీయులు బాయికాట్ మాల్దీవ్స్ నినాదం ఇచ్చారు. ఇది చాలా ట్రెండ్ అయింది. దీంతో స్పందించిన మాల్దీవులు ప్రభుత్వం వెంటనే దిద్దుబాటు చర్యలు చేపట్టింది. ఆ వ్యాఖ్యలతో ప్రభుత్వానికి సంబంధం లేదని తెలిపింది. అనంతరం సదరు మంత్రులను తొలగించింది.తాత్కాలికంగా దిద్దుబాటు చేపట్టినా.. తర్వాత అధ్యక్షుడు మయిజ్జు తీసుకున్న భారత వ్యతిరేక నిర్ణయాలు ఇరు దేశాల మధ్య దూరాన్ని మరింత పెంచాయి.

# ఆ ముగ్గురు..కలివిడి కాపురం

విజయవాడ, మే 11 చంద్రబాబు, మోదీ, పవన్ కల్యాణ్ ముగ్గురు కలిశారు. ముగ్గురి మైండ్ సెట్ వేరు. అయితే ముగ్గురిదీ అధికారమే ఆఖరి లక్ష్యం. కాని కొన్ని విషయాల్లో మాత్రం ముగ్గురి అభిప్రాయాలు వేరు వేరుగా ఉంటాయి. గత పదేళ్ల నుంచి నరేంద్ర మోదీని, జనసేన పార్టీ పెట్టిన తర్వాత పవన్ కల్యాణ్ ను, నలభై ఐదేళ్ల నుంచి చంద్రబాబును రాజకీయాల్లో చూస్తూనే ఉన్నాం. కేంద్రంలో పదేళ్లు అధికారంలో ఉన్న నరేంద్ర మోదీ, పధ్నాలుగేళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు, ఫుల్లు ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న పవన్ కల్యాణ్ లు ముగ్గురు కలిస్తే రానున్న ఎన్నికల్లో కూటమికి జరిగే లాభమేంటి? జరగనున్న నష్టమేంటి? అన్న దానిపై చర్చ జరుగుతుంది.



రెండో అతిపెద్ద పార్టీగా...

ఎన్డీఏలో రెండో అతిపెద్ద పార్టీగా తెలుగుదేశం పార్టీ ఉంది. ఎన్డీఏ కూటమిలో బీజేపీ తర్వాత స్థానం టీడీపీ ఎక్కువ స్థానాల్లో పోటీ చేస్తుంది దేశ వ్యాప్తంగా జరుగుతున్న ఎన్నికల్లో పొత్తులు ఖరారయిన తర్వాత మొత్తం 543 స్థానాల్లో ఎన్డీఏ నుంచి అత్యధిక స్థానాల్లో బీజేపీ పోటీ 445 లోక్ సభ నియోజకవర్గాల్లో పోటీ చేస్తుంది. బీజేపీ తర్వాత ఎన్డీఏలో అత్యధిక లోక్ సభ స్థానాల్లో టీడీపీ పోటీ చేస్తుంది. పదిహేడు లోక్ సభ స్థానాల్లో పోటీతో రెండో స్థానంలో టీడీపీ ఉండగా, జేడీయూ 16 స్థానాలు, శివసేన షిండేవర్గం 13, పీఎంకే 10 ఎన్సీపీ అజిత్ పవార్ 5, లోక్ జనశక్తి 5 స్థానాల్లో పోటీలో ఉన్నాయి. అందుకే ఏపీపై అందులోనూ దక్షిణ భారతదేశంలో ఉన్న అన్ని రాష్ట్రాల్లో కర్ణాటక తర్వాత ఏపీ నుంచే ఎక్కువ స్థానాలు సాధించాలన్న ఉద్దేశ్యంతో కమలనాధులున్నారు.

ఇక.. ఆ ముగ్గురు..

ప్రధానిగా పదేళ్ల పాటు పనిచేసిన నరేంద్ర మోదీపై అవినీతి మచ్చ లేదు. అయితే అదే సమయంలో పారిశ్రామికవేత్తలైన అంబానీ, అదానీలకు అండగా నిలిచారన్న విమర్శలున్నాయి. ఎన్నికలకు ముందు చెప్పిన హామీలను ఏవీ అమలు పర్చరన్న అభిప్రాయం కూడా మోదీ పై ఉంది. 2014 ఎన్నికలకు ముందు స్విస్ నుంచి నల్లధనం తెప్పించి ప్రతి పేదవాడి బ్యాంకు అకౌంట్ లో పదిహేను లక్షలు ఇస్తామన్నారు. వేయలేదు. అదే సమయంలో కోటి ప్రభుత్వ ఉద్యోగాలు ఐదేళ్లలో కల్పిస్తామని గత ఎన్నికల్లో చెప్పారు. ఆచరణ సాధ్యంలో విఫలమయ్యారు. ఇక ప్రభుత్వ సంస్థలను ప్రయివేటు పరం చేయడంలో దిట్ట అని పేరు తెచ్చుకున్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ ఇందులో భాగమే. ఇక విశాఖకు రైల్వే జోన్ ఇచ్చినట్లు ప్రకటించినా అది కార్యరూపం దాల్చలేదు. పోలవరం నిర్మాణం నిధుల విడుదలలో శ్రద్ధ చూపలేదు. కాకుంటే రహదారులు, ఎయిర్‌పోర్టులు, రైళ్లు వంటి వాటిపై ఆయన ఎక్కువగా ఫోకస్ పెడతారన్న పేరుంది. గ్యాస్ సిలిండర్ ధరను పెంచడంతో పాటు పెట్రోలు, డీజిల్ ధరలు కూడా విపరీతంగా పెంచి సామాన్య, మధ్య తరగతి ప్రజలతో పాటు నిత్యావసర సరుకుల పెరుగుదలకు కారణమయ్యారన్న ఆరోపణలున్నాయి

చంద్రబాబు :

నలభై ఐదేళ్ల రాజకీయ అనుభవం ఉన్న నేతగా పేరుంది. విజన్ ఉన్న లీడర్ గా ఆయనకు ఇప్పటికీ ముద్ర ఉంది. అయితే ఎప్పుడూ ఒంటరిగా ఎన్నికల్లో గెలవలేరన్న అపవాదు కూడా ఆయనపై ఉంది. అది రాజకీయ అంశమైతే.. చంద్రబాబు కూడా సంస్కరణలకు పెట్టింది పేరు. పరిశ్రమల స్థాపనకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చే చంద్రబాబు సామాన్య, పేద, రైతు వర్గాలను మాత్రం పట్టించుకోరన్న విమర్శలు ఆయనపై ఉన్నాయి. విద్యుత్తు నుంచి అన్ని అంశాల్లో సంస్కరణలను కోరుకునే వ్యక్తి చంద్రబాబు. ఆయనలో రాష్ట్రం అభివృద్ధి కంటే కీర్తికాంక్ష ఎక్కువగా కనపడుతుంది. తన వల్లనే అంతా జరిగిపోయిందన్న భ్రమలో ఆయన ఉండటమే దీనికి కారణం. ఆయన ముఖ్యమంత్రి పదవిని చేపట్టిన తర్వాత తనకు తాను చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గా చెప్పుకుంటారు. తరచూ వీడియో సమావేశాలు నిర్వహిస్తూ పద్దెనిమిది గంటల పాటు రోజుకు పనిచేసే సత్తా ఉన్న నేతగా ఆయనకు పేరుంది. అయితే ఆయన హయాంలో అభివృద్ధి ఎంత జరిగిందో అప్పులు కూడా అదేస్థాయిలో జరిగాయన్నది లెక్కలు చెబుతున్నాయి. ఆర్థిక నిపుణులు సయితం చంద్రబాబు పరిపాలనపై గతంలో అభ్యంతరాలు చెప్పిన సందర్భాలున్నాయి.

పవన్ కల్యాణ్ :

జనసేన పార్టీ పెట్టి పదేళ్లు దాటుతుంది. అయితే ఇంత వరకూ ఆయన శాసనసభలో కాలుమోపలేదు. అయితే ప్రజలకు సేవ చేయాలన్న తపన అయితే ఉంది. అన్యాయం జరిగితే ప్రశ్నించకుండా ఉండలేని మనస్తత్వం. 2014లో టీడీపీ, బీజేపీకి మద్దతిచ్చి.. ఆ పార్టీలనే 2019 ఎన్నికల్లో వ్యతిరేకించారు. తీవ్రంగా విమర్శించారు. తిరిగి 2024లో అదే పార్టీలతో జతకట్టారు. నిలకడలేని మనస్తత్వం అంటారు. స్థిరత్వం లేని ఆలోచనలు ఆయన సొంతంగా చెప్పాలి. ఎప్పుడు ఏం మాట్లాడతారో? ఆయనకే తెలియదు. రాజకీయ వెండి తెరపై ఇంత వరకూ స్క్రీన్ స్పేస్ దొరకని నేతగా మిగిలిపోయినా బలమైన అభిమానులు ఆయన సొంతం. అదే సమయంలో బలమైన సామాజికవర్గానికి బ్రాండ్ అంబాసిడర్ గా ఉన్నారు. ఆయన పక్కన ఉంటే సంబరపడినంత సేపు పట్టదు.. వ్యతిరేకించడానికి. అదే ఆయనతో భయం. ఏమాత్రం సర్దుకుపోయే మనస్తత్వం కాదంటారు. ఇచ్చిన హామీలను అమలు పర్చాలని ఆయన కోరుకుంటారు. కానీ వాటి సాధ్యాసాధ్యాలను గురించి ఆలోచించరు. ఇలా ముగ్గురు భిన్నమైన వ్యక్తిత్వం.. విభిన్నమైన మనస్తత్వం ఉన్న నేతలు ముగ్గురు కలిశారు. ముగ్గురిపై నమ్మకం లేకపోవడమే అతి పెద్ద మైనస్. మరి ఈ ఎన్నికల్లో ఈ కూటమి ఎంత మేర విజయం సాధిస్తుందన్నది చూడాల్సి ఉంది.

# 4 లక్షల 44వేల 218 పోస్టల్ బ్యాలెట్స్..

విజయవాడ, మే 11, న్నికల విధులలో పాల్గొంటున్న ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ను పెద్ద ఎత్తున ఉపయోగించుకున్నారు. ఎన్నికల విధులో ఉన్న ఉద్యోగులు ఓటు హక్కును వినియోగించుకునేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్లలో 25 పార్లమెంటరీ నియోజకవర్గాలకు 4,44,216 మరియు 175 అసెంబ్లీ నియోజకవర్గాలకు 4,44,218 పోస్టల్ బ్యాలెట్ పోలైనట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనా తెలిపారు. రాష్ట్రంలో అసెంబ్లీ నియోజక వర్గాల వారీగా ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్లలో ఈ నెల 5 న ప్రారంభమై 9న ముగిసిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియలో పెద్ద ఎత్తున ఉద్యోగులు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారన్నారు. పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ ముగింపు రోజైన 9 వ తేదీన న పార్లమెంటు నియోజకవర్గాలకు 11,374 ఓట్లు, అసెంబ్లీ నియోజక వర్గాలకు 11,370 ఓట్లు పోలయ్యాయని తెలిపారు. పార్లమెంటరీ నియోజక వర్గాల వారీగా అత్యధిక మొత్తంలో 22,650 పోస్టల్ బ్యాలెట్ నెల్లూరు నియోజక వర్గంలో పోల్ అవ్వగా, అత్యల్పంగా 14,526 ఓట్లు అమలాపురం (ఎస్సీ) నియోజక వర్గంలో పోల్ అయ్యాయని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు వినియోగించుకున్న ఇద్దరు ఓటర్లు పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు వేయలేదు. ఏపీలో మొత్తం దాదాపు 13 లక్షల మంది ఉద్యోగులు ఉన్నారు. వీరిలో దాదాపు 5 లక్షల మంది ఎన్నికల విధుల్లో పాల్గొంటున్నారు. ఇందులో 4 లక్షల 30 వేల మంది పోస్టల్ బ్యాలెట్ కోసం రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. వీరిలో లక్షా 5 వేల మంది టీచర్లే ఉన్నారు.. 40 వేల మంది పోలీసులు ఉన్నారు. 2019 ఎన్నికల్లో పోస్టల్ బ్యాలెట్ ఉపయోగించుకున్న వారు 2 లక్షల 38 వేల మంది మాత్రమే.. కానీ ఈ నంబర్ ఇప్పుడు డబుల్ అయ్యింది. ప్రభుత్వంపై ఉద్యోగులకు పాజిటివ్ ఇమేజ్ ఉంటే ఓటు వేయడానికి ఆసక్తి చూపించరు కానీ వ్యతిరేకత ఉంటేనే ఓటు రూపంలో చూపిస్తారన్న చర్చ జరుగుతుంది. గతంలో లేనట్టుగా ఈసారి తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఎక్కువగా ఆసక్తి చూపించారు. ఓటింగ్ తమకు అనుకూలమంటే.. తమకని అటు కూటమి, ఇటు వైసీపీ నేతుల చెప్పుకుంటున్నారు. పార్టీల నేతలు వీరిని కూడా ప్రలోభాలకు గురి చేయాలనుకున్నారు. కొన్ని చోట్ల 5 వేలు.. మరికొన్ని చోట్ల 3 వేలు అంటూ బేరసారాలు నడిచాయి. కొందరికి ఎన్వలప్స్‌లో మరికొందరికి యూపీఐ ద్వారా పేమెంట్స్ అందినట్టు ఆరోపణలు వినిపించాయి. అయితే ఈసీ దీనిపై ఫోకస్ చేసింది.. కొందరు ఉద్యోగులపై చర్యలు కూడా తీసుకుంటామని హెచ్చరించింది. దాంతో ప్రలోభాలు చాలా వరకు తగ్గిపోయినట్లుగా భావిస్తున్నారు.

# ఇక ప్రలోభాల ఎర

విజయవాడ, మే 11 ఎండలను సైతం లెక్కచేయకుండా పోటాపోటీ ప్రచారాలతో హోరెత్తిస్తున్నారు అన్ని పార్టీల నాయకులు. నవరత్నాలని వైసీపీ అంటుంటే.. సూపర్ సిక్స్ హామీలతో టీడీపీ, జనసేనలు దూసుకుపోతున్నాయి. వైసీపీని గద్దె దించడమే లక్ష్యంగా ఏర్పడిన ఎన్డీఏ కూటమి నేతలు ఎక్కడికక్కడ వైసీపీ ప్రభుత్వ విధానాలను ఎండగడుతూ.. ఆలోచించి ఓటేయాలని ప్రజలకు పిలుపునిస్తున్నారు. మరోవైపు షర్మిల తనదైన స్టైల్‌లో అన్న జగన్‌ని టార్గెట్ చేస్తూ న్యాయాన్ని గెలిపించాలని కడప వాసుల్ని కోరుతున్న తీరు ఆలోచింపచేస్తుందంటున్నారు.జగన్ సర్కారు మద్యంపాలసీ, ఇసుక దందాలు, వైసీపీ నేతల అరాచకాలపై ఫైర్ అవుతూ ఎన్నికల ప్రచారంలో క్లైమాక్స్ పంచ్‌లు విసురుతున్నారు టీడీపీ అధినేత చంద్రబాబు.. నవరత్నాల పేరుతో జగన్ ప్రజలకు చాక్లెట్ ఇచ్చి.. నెక్లెస్‌లు తీసుకుంటున్నారని విమర్శలు గుప్పిస్తున్నారు. విశాఖలో వైసీపీ నేతలు భూములు ఆక్రమించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ రుషికొండకు బోడుగుండు చేశారని మండిపడ్డారు. విశాఖలో ప్రతిపక్షనేతలను తిరగనివ్వలేదని ఆరోపించారు.జగన్ హయాంలో రాష్ట్రంలో శాంతిభద్రతలు ప్రమాదకరస్థితికి చేరయనడానికి ఎంపీ రఘురామకృష్ణంరాజు ఉదంతమే నిదర్శమని మండిపడ్డారు.ఎంపీగా రఘురామరాజుని తన నియోజకవర్గంలో తిరగనీయకుండా చేసిన సైకో జగన్‌ని తరిమికొట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు.అరాచక ప్రభుత్వానికి అంతం పలకాలంటే ఎండకు భయపడి ఎవరూ ఇంట్లో కూర్చోకూడదని. ఓటర్లు ఇంట్లో ఉంటే వైసీపీ గొడ్డలి మీ ఇంటికి వస్తుందని హెచ్చరిస్తున్నారు. పవన్ పోరాటం వలనే కూటమి ఏర్పడిందని పవన్ రియల్ లైఫ్‌లో కూడా హీరోయే అని చంద్రబాబు ప్రశంసించారు.కూటమి ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ వారాహి రథ యాత్రతో రాష్ట్రాని చుట్టి వచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా చంద్రబాబుతో ప్రజాగళం సభలో పాల్గొని జగన్ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. శాంతిభద్రతల్ని భగ్నం చేసి.. భూముల్ని మింగేసి.. వనరుల్ని దోచేసే జగన్ లాంటి వ్యక్తి వ్యవస్థకు చాలా ప్రమాదమని మండిపడ్డారు. ఐదేళ్ల పాలనలో ప్రజలు పడిన కష్టాలు, అనుభవించిన బాధలు.. వైసీపీని కూకటివేళ్లతో పెకలించబోతున్నాయని ధీమా వ్యక్తం చేస్తున్నారు. కూటమి ఏర్పాటుకు ప్రజాగ్రహమే ఊపిరులూదిందని ఆ జనాగ్రహమే రేపు జగన్ను ఓడించి తీరుతుందని స్పష్టం చేస్తున్నారు.పీసీసీ అధ్యక్షురాలి బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి అటు జగన్‌తో పాటు టీడీపీ, బీజేపీలను ఒక రేంజ్లో టార్గెట్ చేస్తూ వచ్చారు వైఎస్ షర్మిల.. న్యాయయాత్రతో రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్తేజం నింపే ప్రయత్నం చేశారు. ప్రచారముగింపు దశలో మీడియా ముఖంగా వాయిస్ వినిపిస్తున్న పీసీసీ ప్రెసిడెంట్.. తాను ఎంపీగా పోటీ చ చేస్తున్న కడపపైనే ఫోకస్ పెట్టారు. చెల్లెలి దూకుడుతో ఉలిక్కి పడ్డ జగన్ ఆమెనే టార్గెట్ చేస్తున్నారు.షర్మిల రాజకీయ కాంక్ష వల్లనే కుంటుంబంలో కలహాలు ఏర్పడ్డాయన్న జగన్ వ్యాఖ్యలకు షర్మిల స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. రాజకీయ కాంక్ష.. డబ్బు కాంక్ష ఉంటే.. సీపీని జగన్ కు వదిలేదాన్ని కాదని షర్మిల అన్నారు. జగన్ జైల్లో ఉంటే కాళ్లకు బలపాలు కట్టుకుని పాదయాత్ర చేశానని.. జగన్ కోసం పడ్డ కష్టానికి రాజకీయ కాంక్ష అనే బహుమానం ఇచ్చారని కన్నీటి పర్యంతమయ్యారు. చెల్లెలిని నాశనం చేయడానికి జగన్ కంకణం కట్టుకున్నారని ఆరోపించారు. వివేకా హ్యతతో పాటు , వైఎస్ మరణానికి సంబంధించి జగన్‌పై ఘాటైన విమర్శలు చేస్తూ ఓటర్లను ఆలోచింపచేస్తున్నారు.

# ఏడు కోట్ల నగదు స్వాధీనం

కాకినాడ,తూర్పుగోదావరి జిల్లాలో పోలీసులు భారీగా నగదును స్వాధీనం చేసుకున్నారు. నల్లజర్ల మండలం అనంతపల్లి వద్ద లారీ ఢీకొట్టడంతో టాటా ఏస్ వాహనం బోల్తా పడింది. ఆ వాహనంలో తవుడు బస్తాల మధ్య 7 అట్టపెట్టెల్లో నగదు పెట్టి తరలిస్తున్నట్లు స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. పట్టుబడిన మొత్తం సుమారు రూ. 7కోట్లుగా సమాచారం. వాహనం విజయవాడ నుంచి విశాఖ వైపు వెళ్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. బోల్తాపడిన టాటా ఏస్ వాహన డ్రైవర్కు గాయాలు కావడంతో అతడిని గోపాలపురం ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

# జగన్ తల్లిని మోసం చేశాడా..?

కడప, మే 11, జగన్ తల్లిని మోసం చేశాడా? ప్రజా ప్రతినిధిని చేస్తానని చెప్పి మాట తప్పాడా? షర్మిల ఇప్పుడు సంచలన విషయాలు బయట పెట్టారు. టీవీ9 ఇంటర్వ్యూలో షర్మిల వ్యక్తిత్వాన్ని కించపరుస్తూ జగన్ కీలక వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. దీనిపై షర్మిల స్పందించారు. ఎంపీని చేస్తానని అమ్మకి ఇచ్చిన మాటనే జగన్ నిలబెట్టుకోలేదు. ఆయన విలువలు, విశ్వసనీత గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందని సంచలన విషయం బయటపెట్టారు. జగన్ మానసిక పరిస్థితిపై కూడా తనకు అనేక రకాల అనుమానాలు ఉన్నాయని ఎద్దేవా చేశారు.వైయస్ విజయమ్మ వైసీపీ గౌరవ అధ్యక్షురాలుగా వ్యవహరించిన సంగతి తెలిసిందే. వైయస్ రాజశేఖర్ రెడ్డి మరణం తరువాత ఆమె పులివెందుల ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలిచారు. అటు తరువాత ఆమె వైసీపీలో ఎటువంటి పదవి చేపట్టలేదు. ముఖ్యంగా జగన్ జైలులో ఉన్నప్పుడు విజయమ్మ షర్మిల తో కలిసి పార్టీని కాపాడగలిగారు. 2014, 2019 ఎన్నికల్లో వైసీపీకి మద్దతుగా ప్రచారం చేశారు. 2014 ఎన్నికల్లోవిశాఖపట్నం పార్లమెంట్ స్థానం నుంచి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేశారు. కానీ బిజెపి అభ్యర్థి చేతిలో ఓడిపోయారు. 63 అసెంబ్లీ స్థానాలు, ఏడు పార్లమెంట్ సీట్లలో గెలుపొందారు. అటు తరువాత రాజ్యసభ, ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసిపికి అవకాశం వచ్చింది. కానీ ఎన్నడు విజయమ్మ పేరును పరిగణలోకి తీసుకోలేదు.2019 ఎన్నికల్లో చాలామందికి రాజకీయ జీవితం ప్రసాదించారు. కొత్త కొత్త నేతలకు టిక్కెట్లు ఇచ్చి ప్రోత్సహించారు. కానీ తన తల్లి ముందు ఎన్నికల్లో ఓడిపోయిందని.. వైసీపీ ఆవిర్భావం నుంచి పని చేస్తోందని.. తనకు అండగా నిలిచింది అన్న విషయాన్ని జగన్ మరిచిపోయారు. గత ఎన్నికల్లో అద్భుత విజయాన్ని సొంతం చేసుకున్నారు జగన్. ఎమ్మెల్సీలతో పాటు రాజ్యసభ సీట్లలో కూడా వైసీపీకి ప్రాతినిధ్యం పెరిగింది. కానీ ఎన్నడూ విజయమ్మ పేరును పరిగణలోకి తీసుకోలేదు. ఇప్పుడు అదే విషయాన్ని షర్మిల గుర్తు చేస్తున్నారు.వైయస్ రాజశేఖర్ రెడ్డి కుటుంబంలో షర్మిల చిచ్చు పెట్టారని జగన్ తాజాగా ఆరోపించారు. టీవీ9 ఇంటర్వ్యూలో ఇదే విషయాన్ని చెప్పుకొచ్చారు. దీనికి కౌంటర్ ఇస్తూ షర్మిల మాట్లాడారు. తనను రాజకీయాల్లోకి తీసుకొచ్చింది ఎవరు అని ప్రశ్నించారు. జగన్ అరెస్ట్ సమయంలో, 19 మంది ఎమ్మెల్యేలు రాజీనామా చేసినప్పుడు ఉప ఎన్నికల్లో ప్రచారం చేయమని అడిగింది మీరు కాదా అంటూ నిలదీశారు. సమైక్యాంధ్ర ఉద్యమం, బైబై బాబు క్యాంపైన్, తెలంగాణలో పాదయాత్ర వంటి సమయంలో తన అవసరాన్ని తీర్చుకోలేదా అని జగన్మోహన్ రెడ్డిని నిలదీశారు. తల్లిని న్యాయం చేయలేని వాడు ప్రజలకు ఏం చేస్తాడని షర్మిల ఘాటుగానే స్పందించారు. ఇప్పుడు ఆమె కామెంట్స్ వైరల్ అవుతున్నాయి.

# సింగిల్ డే తిరుమల టూర్...

హైదరాబాద్, మే 11 (న్యూస్ పల్స్) తిరుమల శ్రీవారి భక్తుల కోసం మంచి ప్యాకేజీ వచ్చేసింది. కేవలం ఒక్క రోజు వ్యవధిలోనే ఈ టూర్ ప్యాకేజీ పూర్తి అవుతుంది. దీన్ని తెలంగాణ టూరిజం ఆపరేట్ చేస్తుంది. బస్సులోనే వెళ్లాల్సి ఉంటుంది.ఈ టూర్ ప్యాకేజీ టికెట్ ధరలు చూస్తే పెద్దలకు రూ. 3,700గా ఉంది. ఇక చిన్నారులకు రూ. 2,960గా నిర్ణయించారు. ఈ ప్యాకేజీలో తిరుమలలో శ్రీవారి శీఘ్రదర్శనం ఉచితంగా ఉంటుంది.

తిరుమల టూర్ ప్యాకేజీ వివరాలు :

హైదరాబాద్ నుంచి బస్సు జర్నీ ద్వారా ఈ ప్యాకేజీని ఆపరేట్ చేస్తుంది.

కేవలం ఒకే ఒక్క రోజులోనే తిరుపతి, తిరుమల, తిరుచానూర్ కవర్ అవుతాయి.

ఆజీఎ 1 - సాయంత్రం 5 గంటలకు హైదరాబాద్ నుంచి బస్సు బయల్దేరుతుంది. (సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్ 9848540374)

ఆజీఎ 2 - ఉదయం 7 గంటలకు తిరుమలకు చేరుకుంటారు. ఫ్రెషప్ అయిన తర్వాత స్థానికంగా ఉండే ఆలయాలను చూస్తారు. ఆ తర్వాత తిరుమలలో శ్రీవారి శీఘ్రదర్శనం ఉచితంగా ఉంటుంది. అనంతరం తిరుపతికి చేరుకుంటారు.తిరుపతిలో ఫ్రెషప్ అవుతారు. సాయంత్రం 5 గంటలకు రిటర్న్ జర్నీ స్టార్ట్ అవుతుంది.

# పోలింగ్ కు పకడ్బందీ ఏర్పాట్లు

## జిల్లా ఎన్నికల అధికారి ఎస్. డిల్లీరావు

విజయవాడ, 13వ తేదీన పోలింగ్ కోసం పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నాం. పోలింగ్ కోసం రిజర్వ్ సిబ్బందిని కూడా అందుబాటులో ఉంచాం. మొత్తం 1592 పోలింగ్ స్టేషన్లలో ఎటువంటి ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టామని జిల్లా ఎన్నికల అధికారి ఎస్. డిల్లీరావు అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద తాగునీరు, మరుగుదొడ్లు, ఎండ నుంచి రక్షణ కల్పించేందుకు టెంట్లు, బారికేడ్లు ఏర్పాటు చేస్తున్నాం. మొబైల్ ఫోన్లు పోలింగ్ స్టేషన్లలోకి అనుమతించబడువు కాబట్టి, వీలైనంత వరకు తీసుకురావద్దు. ఎక్కువ మంది అభ్యర్థులుండి, రెండు బీయూలున్న చోట ఇబ్బందుల్లేకుండా సంబంధిత సిబ్బందికి శిక్షణనిచ్చాం. ఉదయం గం.5.45లకు హాజరైన పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో మాక్ పోల్ నిర్వహించబడుతుంది. సాంకేతిక సమస్యలు తలెత్తితే, సత్వర పరిష్కారం కోసం నిపుణులతో పాటు, బెల్ ఇంజనీర్లను అందుబాటులో ఉంచాం. సమస్య తలెత్తితే 15 నిమిషాల్లోగా పరికరాలను మార్చేలా మార్పించేలా జాగ్రత్తలు తీసుకున్నాం. 1200 ఓట్లు కంటే ఎక్కువ ఉన్న పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన చర్యలు చేపట్టాం. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ శుక్రవారంతో ముగిసింది. హోం ఓటింగ్, పోస్టల్ బ్యాలెట్లకు సంబంధించిన మార్క్డ్ కాపీ సిద్ధం చేస్తున్నాం. పోలింగ్ పరికరాలు 125 శాతం అందుబాటులో ఉన్నాయి. స్ట్రాంగ్ రూమ్స్ సిద్ధంగా ఉన్నాయి. కౌంటింగ్ హాళ్లలో ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఎక్కడా రీపోలింగ్ కు ఆస్కారం లేకుండా ఎన్నికల నిర్వహణ సజావుగా సాగేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాం. ప్రజలందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన అన్నారు. పోలీస్ కమిషనర్ పీహెచ్డీ రామకృష్ణ మాట్లాడుతూ అన్ని శాఖలో సమన్వయంతో పోలీస్ శాఖ పని చేస్తోంది. 332 ప్రాంతాలను సమస్యాత్మకమైనవిగా గుర్తించాం. ఆయా ప్రాంతాల్లో అదనపు బలగాలను ఏర్పాటు చేశాం. అత్యవసర పరిస్థితుల కోసం ప్రత్యేక బృందాలు పనిచేస్తున్నాయి. పెద్ద ఎత్తున మద్యం, నాటుసారా సీజ్ చేశాం. ఉచితాల పంపిణీని అడ్డుకుంటున్నాం. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిని అదుపులోకి తీసుకున్నాం. పారదర్శకంగా, శాంతియుతంగా ఎన్నికలను నిర్వహించేందుకు అందరూ సహకరించాలి. సమస్యలు సృష్టించాలనుకునే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. బయటి వ్యక్తులు శనివారం సాయంత్రం 6 గంటల్లోగా నియోజకవర్గాన్ని వదిలి వెళ్లాలని అన్నారు.

# పోలింగ్ కు పోలీసులు సిద్ధం

## రాచకొండ సీపీ తరుణ్ జోషి

రాచకొండ,లోక్ సభ ఎన్నికలకు పటిష్టమైన బంద్ బస్త్ ఏర్పాటు చేసాము. ఎల్లుండి 7 నుండి సాయంత్రం 6 వరకు పోలింగ్ జరగనుందని రాచకొండ సిపి తరుణ్ జోషి అన్నారు.. దేశంలోనే అతి పెద్ద కమిషనరేట్ రాచకొండ కమిషనరేట్. రాచకొండ కమిషనరేట్ పరిధిలో 5 పార్లమెంట్ కాంస్టిట్యూఎన్సీ, 13 అసెంబ్లీ సెగ్మెంట్లు ఉన్నాయి. 3396 పోలింగ్ స్టేషన్స్ , 1590 పోలింగ్ లొకేషన్స్ ఉన్నాయి , అందులో 533 క్రిటికల్ పోలింగ్ స్టేషన్స్, 188క్రిటికల్ లొకేషన్స్ ఉన్నాయి. రాచకొండ పోలీస్ కమిషనరేట్లో 328 రూట్లు 8 డిస్ట్రిబ్యూషన్ సెంటర్స్ 3 స్ట్రాంగ్ రూమ్స్/ కౌంటింగ్ సెంటర్స్ ఉన్నాయి. కమిషనరేట్ పరిధిలో మొత్తం సుమారు 60 లక్షలు జనాభా ఉండగాఅందులో 35 లక్షల 27 వేల 441 ఓటర్లు ఉన్నారు. మార్చ్ 16 ఎలక్షన్ షెడ్యూల్ విడుదలైన తర్వాత ఇప్పటివరకు 11.9 కోట్ల క్యాష్, 75లక్షలు విలువ చేసే 12,240 లీటర్ల లిక్కర్,14.7 లక్షలు విలువజేసే245ణతీఎబ ప్రెసియోస్ మెటల్స్, ఒకటి పాయింట్ 9 5 కోట్లు విలువచేసే డ్రగ్స్, 9.26 లక్షలు విలువ చేసే ఫ్రీ బీస్ సీజ్ చేసాము.

# పిఓ, ఎపిఓ, ఓపిఓ, మైక్రో అబ్జర్వర్లకు సంబంధించిన మూడవ విడత ర్యాండమైజేషన్ పూర్తి

## జిల్లా ఎన్నికల అధికారి/జిల్లా కలెక్టర్ డా జి.సృజన

కర్నూలు, మే 11:- పిఓ, ఎపిఓ, ఓపిఓ, మైక్రో అబ్జర్వర్లకు సంబంధించిన మూడవ విడత ర్యాండమైజేషన్ పూర్తి చేసి సంబంధిత నియోజకవర్గాలలోని పోలింగ్ కేంద్రాలకు కేటాయించడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి/ జిల్లా కలెక్టర్ డా జి.సృజన పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ లోని ఎన్ఐసి సమావేశ మందిరంలో జనరల్ అబ్జర్వర్ జాఫర్ పర్యవేక్షణలో పోలింగ్ సిబ్బంది, మైక్రో అబ్జర్వర్లకు మూడవ విడత రాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించి పోలింగ్ కేంద్రాలకు కేటాయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటికే రెండవ విడత ర్యాండమైజేషన్ పూర్తి చేసి పోలింగ్ సిబ్బందిని, మైక్రో అబ్జర్వర్లను నియోజకవర్గాలకు కేటాయించడం జరిగింది, ఈరోజు మూడవ విడత ర్యాండమైజేషన్ పూర్తి చేసి నియోజకవర్గాలలోని పోలింగ్ కేంద్రాలకు కేటాయించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో డిఆర్ఓ మధుసూదన్ రావు, జిల్లా ఖజానా శాఖ అధికారి రామచంద్ర రావు, జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి దీప్తి, జిల్లా ఇన్ఫార్మాటిక్ అధికారి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు..




కలెక్టరేట్ లోని ఎన్ఐసి సమావేశ మందిరంలో జనరల్ అబ్జర్వర్ జాఫర్ పర్యవేక్షణలో పోలింగ్ పర్సనల్ పిఓ, ఎపిఓ, ఓపిఓ, మైక్రో అబ్జర్వర్లకు సంబంధించిన మూడవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించిన జిల్లా ఎన్నికల అధికారి/జిల్లా కలెక్టర్ డా జి.సృజన

# మే 13 వ తేదిన పోలింగ్ సజావుగా నిర్వహించేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

**డిస్పాచ్ సెంటర్ల వద్ద ఈవిఎం డెమాన్స్ట్రేషన్, సందేహాలను నివృత్తి చేసుకునేందుకు ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేయండి**

**ఓటర్ టర్న్ అవుట్ యాప్ లో నిర్దేశించిన సమయం ప్రకారం ఓటింగ్ పర్సంటేజ్ నివేదికలను ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయాలి**

**ఓటింగ్ శాతాన్ని పెంచే దిశగా ఓటు హక్కు పై అవగాహన కల్పిస్తూ రెండు రోజుల పాటు గ్రామాల్లో దండోరా వేయించండి**

**జిల్లా ఎన్నికల అధికారి/జిల్లా కలెక్టర్ డా జి.సృజన**

కర్నూలు, మే 11:- మే 13 వ తేదిన పోలింగ్ ను సజావుగా నిర్వహించేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా. జి.సృజన రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం పోలింగ్ సన్నద్ధత, ఓటర్ టర్న్ అవుట్ యాప్ తదితర అంశాల పై రిటర్నింగ్ అధికారులతో, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులతో, ఎంపీడీవో, నోడల్ అధికారులు, సెక్టార్ అధికారులతో జిల్లా కలెక్టర్ డా జి.సృజన టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈవిఎం లను ఫస్ట్ లెవెల్ చెక్ అప్ చేయడంతో పాటు ఈవిఎమ్ కమిషనింగ్ చేసి ఏ ఈవిఎమ్ లు పని చేస్తున్నాయని చెక్ చేయడంతో పాటు, పని చేయని ఈవిఎమ్ మెషీన్ లను తీసివేయడం కూడా జరిగిందని అందువల్ల ఈ సారి ఈవిఎమ్ ల రీప్లేస్మెంట్ ఉండకపోవచ్చునన్నారు. అయితే అనుకోని పరిస్థితులలో ఏదైనా ఈవిఎమ్ రీప్లేస్మెంట్ చేయాల్సి వస్తే సంబంధిత పోలింగ్ కేంద్రానికి సెక్టార్ అధికారులు, బెల్ ఇంజనీర్లు వెళ్లి రీప్లేస్మెంట్ చేయుటకు ఎంత సమయం పడుతుందనే దానిమీద మరల ఒకసారి ప్రాక్టీస్ చేయాలని కలెక్టర్ అధికారులనుడిస్పాచ్ సెంటర్ల వద్ద ఈవిఎమ్ మెషీన్ డెమాన్స్ట్రేషన్ కి సంబంధించిన కౌంటర్, వివి ప్యాట్, కంట్రోల్ యూనిట్ , బ్యాలెట్ యూనిట్లు ఏ విధంగా కనెక్ట్ చేయాలి అనే వీడియో ల ప్రదర్శనకు స్క్రీన్లు, అదే విధంగా ఎవరికైనా ఏమైనా సందేహాలు వస్తే వాటిని నివృత్తి చేసేందుకు ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు... పోలింగ్ కేంద్రాల పరిసరాల ప్రాంతాలలో ఉన్న చెత్తను తొలగించడం, పోలింగ్ రూమ్ లను శుభ్రం చేయించడం, వాష్ రూమ్ లలో టాయ్లెట్ విత్ రన్నింగ్ వాటర్ ఉండడం, వాష్ రూమ్ లలో బకెట్, మగ్గు ఉందో లేదో చూసుకోవడం, అదే విధంగా పోలింగ్ కేంద్రాల వద్ద షెడ్, బ్యారికేడింగ్, కుర్చీలు, త్రాగు నీరు, గొడుగులు, పోలింగ్ కేంద్రాల బయట లైటింగ్ ఏర్పాట్లు చేయించడం లాంటి పనులను ఎంపిడిఓ లు పర్యవేక్షించాలన్నారు.. కరెంట్ కోత లేకుండా తగిన చర్యలు తీసుకుంటున్నామని ఒకవేళ అనుకోని పరిస్థితులలో కరెంట్ పోయిన పరిస్థితుల్లో పోలింగ్ కేంద్రాలలో వెలుతురు ఉండే విధంగా రీఛార్జ్ బ్యాటరీ అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలన్నారు... సంబంధిత ఏర్పాట్లు అన్నీ చేశామని ఎంపిడిఓ లు సర్టిఫై చేయాలని జిల్లా పరిషత్ సీఈఓ ను కలెక్టర్ ఆదేశించారు.. పోలింగ్ లొకేషన్ కు ఈరోజు సాయంత్రం నాటికి వీల్ చైర్లు చేరే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.. అదే విధంగా పోలింగ్ లొకేషన్ లలో మెడికల్ క్యాంపు లు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.. ఓటర్ టర్న్ అవుట్ యాప్ లో నిర్దేశించిన సమయం ప్రకారం ఓటింగ్ పర్సంటేజ్ నివేదికలను ఎప్పటికప్పుడు అప్లోడ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఐటీ టీమ్ లను కలెక్టర్ ఆదేశించారు.. అదే విధంగా ఓటింగ్ శాతాన్ని పెంచే విధంగా గ్రామాల్లో ఓటు హక్కు పై అవగాహన కల్పించే విధంగా దండోరా వేయించాలన్నారు. పోలింగ్ జరిగే సమయంలో క్యూ లైన్ లో ఉండే ప్రజలను ఎవరైనా భయభ్రాంతులకు గురి చేసినట్లయితే సంబంధిత వ్యక్తిని వెంటనే అరెస్టు చేసి తీసుకొని వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని ఎస్పీలకు సూచనలు జారీ చేయడం జరిగిందని, సంబంధిత రిటర్నింగ్ అధికారులు కూడా పోలీస్ అధికారులతో లా అండ్ ఆర్డర్ సమీక్ష నిర్వహించుకొని ఈ విషయాన్ని తెలియజేయాలన్నారు. ప్రజలు ధైర్యంగా ఓటు హక్కు వినియోగించుకోవాలనే భరోసాని ఇచ్చే విధంగా ప్రెస్ మీట్ పెట్టడం కానీ లేదంటే పత్రికా ప్రకటన రూపంలో ప్రజలకు తెలియచేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. మే 11 వ తేది సాయంత్రం 6 గంటల నుండి సైలెన్స్ పీరియడ్ మొదలవుతుందని, సైలెన్స్ పీరియడ్ మొదలైనప్పటి నుంచి ప్రోటోకాల్ ప్రకారం చేయాల్సిన పనలను చేయాలని కలెక్టర్ ఆదేశించారు..ప్రతి నియోజకవర్గానికి 3 బెల్ ఇంజనీర్లను కేటాయించడం జరిగిందని ఏదైనా మిషన్ పని చేయకపోయినా, కనెక్ట్ చేయుటకు రాకపోయినా, సాంకేతిక సమస్యలు వచ్చిన వాటిని సరి చేయుటకు బెల్ ఇంజనీర్లు 15 నుండి 20 నిమిషాల్లో సమయంలో సంబంధిత పోలింగ్ కేంద్రాలలో ఉండే విధంగా బెల్ ఇంజనీర్లను సరైన ప్లేస్మెంట్ లో పెట్టాలని రిటర్నింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు... 1096 లొకేషన్ లలో 2,204 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, ప్రతి లొకేషన్ లో కూడా కనీసం ఒక వీల్ చైర్ ఉంటుందని, 3 కంటే ఎక్కువ పోలింగ్ కేంద్రాలు ఒక్కటే లొకేషన్ లో ఉన్నట్లయితే 2 వీల్ చైర్లు ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నామని వాటిని హ్యాండిల్ చేయుటకు ఎన్సిసి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు..పోలింగ్ ముందు రోజు, పోలింగ్ రోజున పోలింగ్ సిబ్బందికి ఏ విధంగా అల్పాహారం, భోజనాలు ఏర్పాటు చేస్తున్నారనే వివరాలను కలెక్టర్ జిల్లా విద్యాశాఖ అధికారి ని అడిగి తెలుసుకున్నారు.. టెలి కాన్ఫరెన్స్ లో పాణ్యం రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, కర్నూలు రిటర్నింగ్ అధికారి, కర్నూలు నగర పాలక సంస్థ మునిసిపల్ కమిషనర్ భార్గవ్ తేజ, ఆదోని రిటర్నింగ్ అధికారి, సబ్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, కోడుమూరు రిటర్నింగ్ అధికారి, కర్నూలు ఆర్డీఓ శేషి రెడ్డి, పత్తికొండ రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ రామలక్ష్మి, ఎమ్మిగనూరు రిటర్నింగ్ అధికారి చిరంజీవి, మంత్రాలయం రిటర్నింగ్ అధికారి మురళి, ఆలూరు రిటర్నింగ్ అధికారి రాము నాయక్, నోడల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు..

# మే 12 వ తేదీన ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి నియోజక వర్గాల్లోని వెళ్లేందుకు డిస్పాచ్ సెంటర్లకు ఆర్టీసీ బస్సుల ద్వారా ఉచిత రవాణా సదుపాయం

కర్నూలు, మే, 11 :మే 12 వ తేదీన పోలింగ్ కేంద్రాల్లో విధులు నిర్వహించే సిబ్బంది వారికి కేటాయించిన నియోజకవర్గాల డిస్పాచ్ సెంటర్లకు వెళ్లేందుకు ఆర్టీసీ బస్సుల ద్వారా ఉచిత రవాణా సదుపాయం కల్పించడం జరుగుతోందని జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి డా.జి.సృజన శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.మే 12 వ తేదీన ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులు వారికి కేటాయించిన నియోజకవర్గాల డిస్పాచ్ సెంటర్లకు వెళ్లేందుకు 120 బస్సులు ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ బస్సుల్లో ప్రయాణించే ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులకు ఉచిత రవాణా కల్పించడం జరుగుతోందని కలెక్టర్ తెలిపారు. మే 12వ తేదిన ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులు ఉ.4:30, ఉ.5:30, 6:30 గం.లకు కర్నూలు నుండి పత్తికొండ, ఎమ్మిగనూరు, మంత్రాలయం, ఆదోని, ఆలూరు, కోడుమూరు నియోజకవర్గాలకు వెళ్లేందుకు, అదే విధంగా మే 12 వ తేదీన ఉ.4:30, ఉ.5:30, 6:30 గం.లకు పత్తికొండ, ఎమ్మిగనూరు, మంత్రాలయం, ఆదోని, ఆలూరు, కోడుమూరు నియోజకవర్గాల నుండి కర్నూలుకు వెళ్లేందుకు బస్సులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. కర్నూలు, ఎమ్మిగనూరు, పత్తికొండ, ఆదోని బస్ స్టేషన్లలో ప్రత్యేక బస్సు కౌంటర్లను కూడా ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ వివరించారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. పోలింగ్ ముందు రోజు,పోలింగ్ రోజున పోలింగ్ సిబ్బందికి అల్పాహారం,భోజన సదుపాయంఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు పోలింగ్

**పోలింగ్ ముందు రోజు,పోలింగ్ రోజున పోలింగ్ సిబ్బందికి అల్పాహారం,భోజన సదుపాయం**

**జిల్లా కలెక్టర్/జిల్లా ఎన్నికల అధికారి డా.జి.సృజన**

కేంద్రాలకు ముందు రోజే అనగా మే 12 వ తేదీ సాయంత్రానికి పోలింగ్ సిబ్బంది చేరుకుంటారని కలెక్టర్ తెలిపారు. వీరికి ఎలాంటి ఇబ్బంది లేకుండా స్నాక్స్, అల్పాహారం,భోజన సదుపాయం కల్పిస్తున్నామన్నారు. ఉద్యోగులకు ఇబ్బంది లేకుండా మధ్యాహ్న భోజన ఏజెన్సీల ద్వారా నాణ్యమైన ఆహారాన్ని ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న ఉద్యోగులకు 12వ తేది సాయంత్రం 5.గం.లకు టీ, స్నాక్స్, రాత్రి 7.గం.లకు అన్నం, పప్పు, కూర, సాంబార్, ఊరగాయ, పెరుగుఅన్నం, పండ్లు, వాటర్ బాటిల్ (500 మి.లీ) ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అదే విధంగా పోలింగ్ రోజున అల్పాహారం ఉ.6గం.ల నుండి ఏర్పాటు చేయడం జరుగుతుందని, అందులో ఉగ్గాని తో పాటు రెండు బజ్జీలు, ఉప్మా చట్నీ, వాటర్ బాటిల్, మధ్యాహ్న భోజనం మ.12.గం.ల నుండి అందుబాటులో ఉంటాయని, అందులో అన్నం, పప్పు, కూర, సాంబార్, ఊరగాయ, పెరుగు అన్నం, వాటర్ బాటిల్ ఇవ్వడం జరుగుతుందన్నారు. సాయంత్రం 5.గం.లకు టీ మరియు బిస్కెట్లు కూడా ఇవ్వడం జరుగుతుందని, అదే విధంగా పోలింగ్ పూర్తి అయిన తర్వాత అరటిపండ్లు, చిన్న బిస్కెట్ పాకెట్స్ కూడా ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు..

# ఓటేద్దాం... రండి...

## పెద్ద ఎత్తున ప్రచారం

విజయవాడ, మే 11ఏపీలో ఎన్నికలు కాకపుట్టిస్తున్నాయి. ఎవరిని అడిగినా ఏ పార్టీ అధికారంలోకి వస్తుందో చెప్పడం కష్టమంటున్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా పోటీ నువ్వా-నేనా అన్నట్లు ఉంది. దీంతో ప్రతి ఒక్క ఓటు కీలకంగా మారింది.దీంతో ఊరు విడిచి ఉపాధి కోసం వెళ్లిన వారు వచ్చి ఓటు వేసి వెళ్లాల్సిందిగా అన్ని పార్టీలు తీవ్రంగా కృషి చేస్తున్నాయి. రానూపోనూ ఛార్జీలతోపాటు మరికొంత సొమ్ము ముట్టచెబుతున్నాయి. హైదరాబాద్, బెంగళూరు, చెన్నైనుంచి ప్రత్యేక బస్సులు, వాహనాలు సమకూర్చాయి. శుక్రవారం రండి...సోమవారం తిరిగి వెళ్లండి నినాదాన్ని తీసుకొచ్చాయి. పోలింగ్ బూత్లో వచ్చిన మెజార్టీ ఆధారంగానే ఈసారి పదవులుంటాయన్న సమాచారంతో దిగువస్థాయి నేతలు పోలింగ్ పెంచేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు....సార్వత్రిక ఎన్నికల పోలింగ్కు సమయం దగ్గరపడటంతో...వివిధ ప్రాంతాల్లో ఉన్న ఓటర్లను స్వగ్రామాలకు రప్పించేందుకు రాజకీయపార్టీలు తంటాలుపడుతున్నాయి. ప్రతి ఒక్క ఓటు కీలకంగా మారింది. గెలుపోటములు నువ్వా-నేనా అన్నట్లు ఉండటం...చాలాచోట్ల మెజార్టీ కేవలం వందల్లోనే ఉంటుందన్న సమాచారంతో అభ్యర్థులు ఏమాత్రం రిస్క్ తీసుకోవడం లేదు. ఎంత ఖర్చయినా పర్వాలేదు...వచ్చి ఓటువేసి వెళ్లండి మేం చూసుకుంటామంటూ భరోసా ఇస్తున్నారు. దీంతో మహానగరాలు ఖాళీ అయిపోతున్నాయి. వరుస సెలవులు రావడంతో దాదాపు శుక్రవారమే జనం ఇళ్లకు బయలుదేరి వెళ్లిపోయారు. శని, ఆదివారాల్లోనూ బస్టాండ్లు, రైల్వేస్టేషన్లు కిటకిటలాడిపోనున్నాయి. ఇప్పటికే దూరప్రాంతాల టిక్కెట్లన్నీ ముందుగానే రిజర్వేషన్లు అయిపోయాయి.ఆంధ్రప్రదేశ్లో ఓటింగ్శాతం ఎంత పెరిగితే కూటమికి అంత ప్రయోజనం ఉండే అవకాశం ఉండటంతో ఓటింగ్ శాతం పెంచేందుకు ఆ పార్టీ అభ్యర్థులు తీవ్రంగా కృషి చేస్తున్నారు. సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. శుక్రవారం బయలుదేరి రండి....సొంత ఊరిలో సోమవారం ఓటేయండి క్యాంపెయిన్ నడుస్తోంది. హైదరాబాద్ నుంచి ఆంధ్రాకు వెళ్దాం...మంచి ప్రభుత్వాన్ని ఎన్నుకుని మన రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుందామంటూ సోషల్మీడియాలో విస్తృతంగా ప్రచారం సాగిస్తున్నారు. అలాగే, చెన్నై, బెంగళూరు, ముంబయిలోనూ వివిధ రకాల పోస్టులతో ఓటర్లను ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నారు. ఎండల్లో ఇంత కష్టపడి ఏం వెళ్తాంలే అనుకుంటున్న బద్ధకస్తులు కూడా ఈ స్లోగన్లు, ప్రచారం చూసి మనసు మార్చుకుంటున్నారు.ప్రతిఒక్కరినీ ఆలోచింపచేసే విధంగా సోషల్ మీడియాలో సాగుతున్న ప్రచారానికి విశేష ఆదరణ లభిస్తోంది. ప్రతిఒక్కరూ వాటిని చూడటమే గాక...వారి ఖాతాల్లో షేర్ చేస్తూ మరికొంతమందిని ఓట్లు వేసేలా పురిగొల్పుతున్నారు. చివరి నిమిషంలో మానుసు మార్చుకుని ఓటు వేసేందుకు బయలుదేరుతున్న వారికోసం రాజకీయపార్టీలు అన్ని ఏర్పాట్లు చేస్తున్నాయి. వివిధ నగరాల నుంచి సొంత ప్రాంతాలకు బస్సులను నడుపుతున్నాయి. పార్టీ సోషల్మీడియా ఖాతాల్లో ఫోన్నెంబర్లు పెట్టి సంప్రదించాల్సిందిగా కోరుతున్నాయి. హైదరాబాద్ లాంటి నగరాల్లో 10 రోజుల ముందు నుంచే ఓటర్ల వివరాలు సేకరించి అందుకు తగ్గట్లుగా ఏర్పాట్లు చేశారు. సొంతంగా వచ్చే వారికి దారి ఖర్చులు ఇస్తున్నారు. మరికొందరు స్వచ్ఛంధంగానే ఓటు వేసేందుకు బయలుదేరారు. సొంత గ్రామాలకు వెళ్తున్న వాహనాలతో రహదారులపైనా, టోల్గేట్లు వద్ద భారీగా ట్రాఫిక్ నిలిచిపోతోంది. ఏదీఏమైనా ప్రతి ఒక్కరూ ఓటు వేసేందుకు ముందుకు రావడం శుభపరిణామం

# తాలిబన్ దేశాన్ని ముంచెత్తిన వరదలు..

## ఒక్కరోజులోనే 200 మంది మృతి..!



తాలిబన్ పాలిత దేశమైన ఆఫ్ఘనిస్థాన్ ను ఆకస్మిక వరదలు ( ముంచెత్తాయి. ఉత్తర ఆఫ్ఘనిస్థాన్లో తాజాగా కురిసిన వర్షాలకు వరద పోటెత్తింది. దీంతో చాలా ప్రాంతాలు నీట మునిగాయి. వరదల కారణంగా భారీగా ఆస్తి, ప్రాణ నష్టం సంభవించింది. ఉత్తర ఆఫ్ఘనిస్థాన్లో వరదల కారణంగా ఒక్కరోజులోనే కనీసం 200 మంది ప్రాణాలు కోల్పోయినట్లు తాలిబన్ అధికారులు ప్రకటించారు. అనేక ఇళ్లు వరదలు కొట్టుకుపోయాయి. సుమారు 100 మందికిపైగా ప్రజలు గాయపడినట్లు చెప్పారు. బాగ్లాన్ ప్రావిన్స్ లోని ఐదు జిల్లాల్లో భారీ వర్షపాతం నమోదైనట్లు చెప్పారు. పదుల సంఖ్యలో ప్రజలు గల్లంతైనట్లు పేర్కొన్నారు.గత నెలలో కురిసిన భారీ వర్షాలకు 100 మంది మరణించిన విషయం తెలిసిందే. ఆ విషాదం నుంచి కోలుకోకముందే మరోసారి వరదలు ఆఫ్ఘాన్ను ముంచెత్తడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చాలా ప్రాంతాలను వరద చుట్టుముట్టింది. దీంతో ప్రజలు ఎటూ వెళ్లలేక ఇళ్లలోనే చిక్కుకుపోయిన పరిస్థితి. రంగంలోకి దిగిన అధికారులు వరదల్లో చిక్కుకున్న వారిని రక్షించేందుకు చర్యలు చేపట్టారు. భారీ వర్షాలకు రాజధాని కాబూల్కు ఉత్తర ఆఫ్ఘనిస్థాన్ను కలిపే ప్రధాన రహదారిని సైతం మూసివేసినట్లు అధికారులు వెల్లడించారు. ఈ వర్షాలకు దాదాపు రెండు వేల ఇళ్లు, మసీదులు, పాఠశాలలు దెబ్బతిన్నట్లు తెలిపారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అంచనా.

# టోల్ గేట్ల వద్ద భారీ క్యూ...

## సొంతూళ్లకు నగర జనం

హైదరాబాద్, మే 11: ఏపీలో ఓట్ల పండుగ మొదలు కానుంది. ఎన్నికల వేళ అక్కడ తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు హైదరాబాద్ (ఊఎటవతీజీఎజీట)లో స్థిరపడిన ఓటర్లు భారీగా తరలివెళ్తున్నారు. ఉద్యోగ, ఉపాధి కోసం ఇక్కడ ఉండి ఐదేళ్లకోసారి తమకు ఇష్టమైన నాయకున్ని ఎన్నుకునేందుకు ఉత్సాహంగా సొంతూళ్లకు కదులుతున్నారు. ఈ క్రమంలో చాలామంది ఓటర్లు ప్రత్యేక బస్సులు, రైళ్లలో ఊర్లకు చేరుకుంటుండగా.. ఇంకొందరు తమ సొంత వాహనాల్లోనే స్వస్థలాలకు బయలుదేరారు. దీంతో హైదరాబాద్ - విజయవాడ హైవేపై రద్దీ నెలకొంది. వారాంతం, వరుస సెలవులు, పోలింగ్ కు ఇంకా రెండు రోజులే టైం ఉండడంతో శనివారం వేకువజాము నుంచే జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ జాం నెలకొంది. ఈ వాహనాలు విజయవాడ మీదుగా రాజమహేంద్రవరం, విశాఖ వైపు తరలివెళ్తున్నాయి. జాతీయ రహదారిపై రద్దీ నేపథ్యంలో నెమ్మదిగా కదులుతున్నాయి. మరోవైపు, హైదరాబాద్ శివారు హయత్ నగర్ నుంచి అబ్దుల్లాపూర్ మెంట్ వరకూ ట్రాఫిక్ కు అంతరాయం కలుగుతోంది. అటు, చౌటుప్పల్, పంతంగి టోల్ ప్లాజాల వద్ద కూడా పెద్ద సంఖ్యలో వాహనాలు బారులు తీరాయి. మరోవైపు, హైదరాబాద్ నుంచి ఓటు వేసేందుకు వెళ్లే వారి కోసం టీఎస్ఆర్టీసీ ప్రత్యేక బస్సులు కేటాయించింది. అటు, దక్షిణ మధ్య రైల్వే సైతం ప్రత్యేక రైళ్లు నడుపుతోంది. ఈ క్రమంలో శుక్రవారం సాయంత్రమే పలువురు ప్రత్యేక బస్సులు, రైళ్లలో తమ సొంతూళ్లకు పయనమయ్యారు. దీంతో బస్టాండ్స్, రైల్వే స్టేషన్లు కిటకిటలాడాయి. కాగా, పది రోజుల ముందే బస్సుల్లో సీట్లన్నీ ఫుల్ అయ్యాయి. సార్వత్రిక ఎన్నికల సందర్భంగా టీఎస్ఆర్టీసీ 2 వేల ప్రత్యేక బస్సులు కేటాయించింది. ఎంజీబీఎస్ నుంచి 500, జేబీఎస్ నుంచి 200, ఉప్పల్ నుంచి 300, ఎల్బీనగర్ నుంచి 300 ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉన్నాయి. అయితే, ప్రయాణికుల రద్దీని బట్టు మరిన్ని బస్సులు పెంచే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఈ క్రమంలో ప్రైవేట్ ట్రావెల్స్ నిర్వాహకులు ఎన్నికల టైంను క్యాష్ చేసుకుంటున్నారు. సాధారణ రోజుల్లో ఏపీలోని ప్రధాన నగరాలకు రూ.500 నుంచి రూ.1000 వరకూ టికెట్ ఛార్జీలుండగా.. ప్రస్తుతం రూ.5 వేల వరకూ ఖర్చు చేయాల్సి వస్తోందని ప్రయాణికులు వాపోతున్నారు. ప్రైవేట్ ట్రావెల్స్ స్లీపర్ బస్సుల్లో హైదరాబాద్ నుంచి విజయవాడ వరకూ టికెట్ రేట్లు రూ.2,500 వరకూ చూపిస్తున్నాయని పేర్కొంటున్నారు. అలాగే, హైదరాబాద్ నుంచి విశాఖ, రాజమండ్రి, కడప, తిరుపతి వంటి ప్రధాన నగరాలకు సైతం అదే రేంజ్ లో రేట్లు చూపిస్తున్నాయని చెబుతున్నారు. ప్రైవేట్ ట్రావెల్స్ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.మరోవైపు, విమానాశ్రయాల్లోనూ ప్రయాణీకుల రద్దీ నెలకొంది. గన్నవరం విమానాశ్రయం శుక్రవారం సాయంత్రం నుంచి రద్దీగా మారింది. ఉమ్మడి కృష్ణా, ఉభయ గోదావరి, గుంటూరు, ప్రకాశం జిల్లాలకు చెందిన ఓటర్లు ఇక్కడ దిగుతున్నారు. హైదరాబాద్, బెంగుళూరు, చెన్నై వంటి నగరాల్లో స్థిరపడ్డ వారు సైతం ఓటేసేందుకు తమ సొంతూళ్లకు వస్తుండడంతో ఎయిర్ పోర్టులు, బస్టాండ్స్, రైల్వే స్టేషన్లలో భారీగా రద్దీ నెలకొంది. దీంతో ఈసారి ఓటింగ్ శాతం పెరిగే అవకాశం ఉందని అంతా భావిస్తున్నారు.



EDITED,PRINTED,PUBLISHED AND OWNED BY PERUMALLA CHENNAKESHAVULU PRINTED AT UTTEJITHA PRINTERS, H.NO: 46/801, BUDHAWARAPETA, KURNOOL DIST. - 518001, ANDHRA PRADESH, INDIA. PUBLISHED AT H.NO: 43/217A, N R PETA, KURNOOL DIST., ANDHRA PRADESH, INDIA. EDITOR : PERUMALLA CHENNAKESHAVULU.RNI No : APTEL 2020/80757